ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526



శుక్రవారం | 21-08- 2026 సంపుటి: 17, సంచిక: 139, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


## దక్షిణాది అభివృద్ధి చెందితేనే..

# దేశాభివృద్ధి పరుగులు



**కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి**

**32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది**

**: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

మహాబలిపురం: కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉ ఒడటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు,

తరువాయి 2వ పేజీలో...



## విద్య, వైద్య రంగానికి

# రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

– మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

– సత్తుపల్లి మునిసిపల్ పరిధిలో రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

– రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన, రూ.1.43 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించిన మంత్రి.

ఖమ్మం /సత్తుపల్లి, ఆగస్టు – 20(ప్రజా కలం న్యూస్) ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్‌లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్త్ సెంటర్ కావాల్సిన వైద్యాధికారులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే శివసాయి నగర్‌లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## సుస్మిత వ్యాఖ్యలు

# ఆమె వ్యక్తిగతం

**కుమార్తె సుస్మిత వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ వివరణ**

నా బిడ్డ అభిప్రాయాలకు రాజకీయంగా నేను బాధ్యురాలిని కాను

కుటుంబ బంధం పేరుతో ఒకరి వ్యాఖ్యలకు మరొకరిని బాధ్యులను చేయడం సరికాదు

సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధంగా షోకాజ్ నోటీసు జారీ చేశారంటూ అభ్యంతరం

పీసీసీ క్రమశిక్షణ కమిటీకి వివరణాత్మక లేఖ పంపిన కొండా సురేఖ

నోటీసును ఉపసంహరించుకోవాలని కమిటీని కోరిన రాష్ట్ర మంత్రి



హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజాకలం) : సీఎం రేవంత్ రెడ్డిపై తన కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని, వాటికి రాజకీయంగా తనను బాధ్యురాలిని చేయడం సముచితం కాదని పేర్కొన్నారు. ఈ మేరకు పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవికి గురువారం ఆమె వివరణాత్మక లేఖ పంపారు. కుటుంబ సంబంధం ఉందనే కారణంతో ఒక వ్యక్తి వ్యక్తిగత

తరువాయి 2వ పేజీలో...



**జూరాలకు భారీ వరద**

**10 గేట్లు ఎత్తివేత**

80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో..

దిగువకు 82,594 క్యూసెక్కుల నీటి విడుదల

2

**భూ భారతి**

**అక్రమాలపై సిబిఐ**

**విచారణ జర్పించాలి**

బి జే ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2

## మంత్రి పొంగులేటి పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలి

శాఖల మధ్య సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలి

మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల్ ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాకలం) రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని

తరువాయి 2వ పేజీలో...

## పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి కేటీఆర్

# సంపూర్ణ సంఘీభావం

వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

వెంటనే జీవో 97ను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

ఇకముందు కూడా విద్యార్థుల ఉద్యమానికి అన్ని విధాలా బీఆర్ఎస్ అండ

హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజాకలం) : రాష్ట్రవ్యాప్తంగా జీవో 97కు వ్యతిరేకంగా పాలిటెక్నిక్ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూర్తి సంఘీభావం ప్రకటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ తప్పుడు నిర్ణయం కారణంగా వేలాదిమంది పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా

తరువాయి 2వ పేజీలో...



## కలం కౌంటర్






## దక్షిణ మధ్య రైల్వే జీఎంతో

# ఎంపీ రఘురాం రెడ్డి భేటీ

రైల్వే సమస్యలపై గళమెత్తిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో పలు అంశాలపై చర్చ

భద్రాచలం రోడ్ స్టేషన్ పేరును కొత్తగూడెం లేదా భద్రాద్రి కొత్తగూడెంగా మార్చాలని వినతి

శ్రీరాముల వారు కొరువుదీరిన భద్రాచలం వరకు రైల్వే లైన్ ను పూర్తి చేయండి

ఖమ్మం ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం దక్షిణ మధ్య రైల్వే ( ఎస్ సి ఆర్ ) పరిధిలోనిపార్లమెంట్ సభ్యులతో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గురువారం సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో పెండింగ్, ప్రస్తుతం కొనసాగుతున్న పలు కీలక రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.

**సమస్యల పరిష్కారానికి పట్టు..**

సమావేశంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

**భూ మార్పిడి – రోడ్ల అభివృద్ధి**

భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ అప్రోచ్ రోడ్డు విస్తరణ కోసం ఖమ్మం స్టేషన్ వద్ద ఉన్న రాష్ట్ర ప్రభుత్వ భూమిని మార్పిడి చేసుకునే ప్రక్రియపై దృష్టి సారించాలని కోరారు.

తరువాయి 2వ పేజీలో...

# దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు

మొదటి పేజీ తరువాయి...

ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.హా సమస్యలు రాష్ట్ర సరిహద్దులను ప్రభుత్వ ఫైళ్ల కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోంద న్నారు. నిబంధన లు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు.హా ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-II పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగు తున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూ పాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటో ందన్నారు. షెడ్యూల్-IXలోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్ప టికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉ ందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్ప టికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్-X సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధ్రప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేవని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వే జీఎంతో ఎంపీ రఘురాం రెడ్డి భేటీ

మొదటి పేజీ తరువాయి...

**కొత్త రైలు మార్గాలు**

ఖమ్మం అర్బన్, పాలేరు నియోజకవర్గాల్లోని సారవంతమైన భూముల గుండా కాకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ ప్రాజెక్టును చేపట్టాలని పునరుద్ఘాటించారు.

స్టేషన్ల ఆధునీకరణ అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కోవిడ్ కాలంలో నిలిచిపోయిన రైళ్లను పునరుద్ధరించాలని, తడికలపుడి, మధిర వంటి ప్రాంతాల్లో మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపింగ్‌లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం రోడ్డు స్టేషన్ పేరును భద్రాద్రి కొత్తగూడెం లేదా కొత్తగూడెం స్టేషన్ గా మార్చండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం నుంచి కొత్తగా ఏర్పడిన నేపథ్యంలో.. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాచలం రోడ్డు పేరిట కొనసాగుతున్న రైల్వే స్టేషన్ పేరును.. భద్రాద్రి కొత్తగూడెం స్టేషన్ లేదా కొత్తగూడెం రైల్వే స్టేషన్ గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమని అక్కడి వరకు రైల్వే లైన్ లేని నేపథ్యంలో..ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం నుంచి తిరుపతికి 'భద్రాద్రి ఎక్స్‌ప్రెస్'ను కొత్తగా ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. శ్రీరామచంద్ర మూర్తి కొలువైన భద్రాచలం వరకు రైలు మార్గాన్ని వేసి,ఆ తర్వాత దానిని ఛత్తీస్ ఘడ్, ఒడిషా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కూడలిగా రూపొందించాలని డిమాండ్ చేశారు.

కారేపల్లి - గాంధీపురం ఆర్వోబీలు, అగ్రహారం అండర్‌పాస్‌లపై కారేపల్లి, గాంధీపురం ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆర్వోబీలు, అగ్రహారం వద్ద అసంపూర్తిగా ఉన్న అండర్‌పాస్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఖమ్మం నగరంలోని కస్బాబజార్ -గాంధీచౌక్ ప్రాంతంలోవరద ముంపు సమస్యపై కూడా ప్రత్యేకంగా ప్రస్తావించిన ఎంపీ, డ్రైనేజీ వ్యవస్థను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రైల్వే జీఎంను ఎంపీ కోరారు.

# భూ భారతి అక్రమాలపై సిబిఐ విచారణ జర్పించాలి

## - బిజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ ) : భూభారతిలో జరుగుతున్న అక్రమాలు, 22ఏ భూముల కుంభకోణాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సీబీఐ సి బి ఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపాము. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం నుంచి అసెంబ్లీ వరకు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి గారి నేతృత్వంలో జరిగిన నిరసన ర్యాలీలో ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను ప్రొహిబిటెడ్ జాబితా నుంచి మార్చిన వ్యవహారం బయట పడిన తర్వాత... అది కేవలం ఒక 'తప్పిదమే'నంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు క్షమాపణ చెప్పడం అనేక అనుమానాలకు, ప్రశ్నలకు తావిస్తోంది. యాదగిరిగుట్టలోని 42 ఎకరాల భూమి వ్యవహారం వెనుక పెద్ద కుట్ర ఉందని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారే పేర్కొన్నప్పటికీ, ఈ అంశంపై ముఖ్యమంత్రి నుంచి ఇప్పటివరకు ఎందుకు స్పష్టమైన స్పందన రాలేదు? ప్రభుత్వ భూముల విషయంలో జరుగుతున్న ప్రతి అనుమానాస్పద వ్యవహారం పై పారదర్శకంగా విచారణ జరగాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.



# సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

మొదటి పేజీ తరువాయి...

అభిప్రాయాలకు మరొకరిని రాజకీయంగా బాధ్యులను చేయడం సరైన పద్ధతి కాదని కొండా సురేఖ తన లేఖలో వివరించారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా పరిగణిస్తూ వివరణ కోరడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు పూర్తి గౌరవం ఉందని మంత్రి స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలకు తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో తనకు ఎలాంటి ప్రత్యక్ష లేదా పరోక్ష ప్రమేయం లేదనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీని కోరారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.

కుమార్తె వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యల విషయంలో తనపై చర్యలు తీసుకోవడం లేదా వివరణ కోరడం న్యాయసమ్మతం కాదనే వాదనను ఆమె ముందుకు తెచ్చారు.

కాగా, బుధవారం వరంగల్ జిల్లా గీసుకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహా పలువురు నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడంతో పాటు, వచ్చే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానని కూడా ప్రకటించారు.

# జూరాలకు భారీ వరద.. 10 గేట్లు ఎత్తివేత

## 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. దిగువకు 82,594 క్యూసెక్కుల నీటి విడుదల



గద్వాల, ఆగస్టు 20 (ప్రజా కలం): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి పెరిగింది. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రాజెక్టుకు 80,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. వరద ప్రవాహం పెరగడంతో అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి 41,540 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పవర్‌హౌస్‌లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ మరో 41,054 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మొత్తం 82,594 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. వరద పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లవద్దని హెచ్చరించారు.

# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు, శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

**22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..**

22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించా రు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచిం చారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి కేటీఆర్

# సంపూర్ణ సంఘీభావం

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జీవో 97ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 97కు వ్యతిరేకంగా విద్యార్థులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తమ హక్కులు, భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై కొన్ని చోట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించినట్లు వెలువడిన దృశ్యాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు. శాంతియుతంగా తమ గోడును వినిపిస్తున్న విద్యార్థుల హక్కులను కాలరాయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలు దెబ్బతినే పరిస్థితి తలెత్తకూడదని కేటీఆర్ స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే అర్థం చేసుకుని, వారి ఆందోళనలకు పరిష్కారం చూపాలని కోరారు. మొండివైఖరి వీడి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో 97పై పునరాలోచన చేయాలని సూచించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ నేతలు పాల్గొని పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. విద్యార్థుల న్యాయమైన పోరాటంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని, ఇకముందు కూడా వారి ఉద్యమానికి అన్ని విధాలుగా పార్టీ అండగా నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో 97ను వెనక్కి తీసుకోవాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 22 నుంచి ఇండ్ల స్థలాల కోసం

# టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

జర్నలిస్టు అమరుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం సుబ్లేడు నుంచి ప్రారంభం

తొలిరోజు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో పర్యటన

జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో సాగనున్న యాత్ర - అన్ని మండలాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు

ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వాలకు ఈ యాత్ర వ్యతిరేకం కాదు - జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్

విలేకరుల సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి.




ఖమ్మం ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ )

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని విగ్రహం వద్ద నుంచి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి కానీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కేవలం జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలు, ఆర్థిక ఇబ్బందుల నడుమ అద్దెలు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఆ హామీని గుర్తుచేయడం కోసమే ఈ పాదయాత్ర అని, ఇదీ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను రాజకీయం చేయాలని కొందరు చూస్తుండటంపై మండిపడ్డారు. యూనియన్ లు, రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పాదయాత్రకు పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.

జర్నలిస్టులు కూడా యూనియన్ లకు అతీతంగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. ఓవైపు వృత్తి ధర్మం నెరవేరుస్తూనే మరోవైపు ఈ పాదయాత్ర సాగించాల్సి ఉంటుంది కాబట్టి పరిస్థితులను బట్టి విరామం ఇస్తూ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. తొలిరోజు పాదయాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ఈ యాత్రను ప్రారంభించి నేరుగా మండల కేంద్రానికి చేరుకుంటుందని, అక్కడి నుంచి కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, ఆయా ప్రాంతాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. మండల కేంద్రాల్లోని సెంటర్లలో జర్నలిస్టు మిత్రులతో సభలు నిర్వహిస్తామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను సానుకూలంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుబాటి మాధవరావు, స్టేట్ ఈసీ మెంబర్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్టు నాగేందర్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంప్‌కు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమాలు నిర్ణీత సమయానికి సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, బారికేడింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పరిశీలి ంచి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశి ంచారు. లబ్ధిదారులతో మంత్రి నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని మంత్రి సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ దశలు, పెండింగ్ అంశాలు, రెవెన్యూ సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మంత్రి అడిగే వివరాలను వెంటనే అందించే విధంగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, అసంపూర్ణ సమాచారం లేదా ఆలస్యానికి అవకాశం లేకుండా ముందస్తుగా అన్ని వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.మంత్రి పర్యటనలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో నిర్వహించే గృహ ప్రవేశాల కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పలు కాలనీలు పరిశీలనకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.బ్ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేశ్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, సంబంధిత అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలి

**- జిల్లా ఉద్యాన అధికారి లత**



గొల్లపల్లి ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు ఓరుగంటి రమణరావు తోటను జిల్లా ఉద్యాన అధికారి కట్ట లత సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు.మన జిల్లాలో ఆయిల్ పామ్ గెలల కోత ప్రారంభం అయ్యిందని రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని తెలిపారు.ఎక్సెల్ అగ్రిటెక్ కంపెనీ చాప్ కట్టర్ ద్వారా ఆయిల్ పామ్ మట్టలను పొడి చేసే యంత్రాన్ని ప్రదర్శన నిర్వహించి దాని పని తీరును పరిశీలించి చెట్టు మట్టలను చిన్న ముక్కలుగా చేసుకోవడం వలన రైతులకు పని భారం తగ్గడమే కాకుండా కట్ చేసిన వాటిని చెట్టు మొదల్లో వేసుకునీ మట్టి కప్పితే భూమిలో సేంద్రియ కార్బనం పెరుగుతుందని తెలిపారు, ఈకార్యక్రమంలో ఉద్యాన అధికారి అర్చన , ఉద్యాన విస్తీర్ణ అధికారులు వంశీ కృష్ణ,అన్వేష్, ఇంజనీర్ సాయి కృష్ణ, పక్కల గ్రామాల రైతులు దామోదర్ రావు, శ్రీనివాస రావు, విద్యుత్ శాఖ ఏ ఈ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బండలింగాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం

మెట్ పల్లి రూరల్, ఆగస్టు 20; ( ప్రజా కలం ):

మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో బాలికల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించారు.




గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వికల్ క్యాన్సర్) నివారణలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి ) టీకా కీలక పాత్ర పోషిస్తుందని ఆరోగ్య సిబ్బంది విద్యార్థినులకు వివరించారు.ఈ సందర్భంగా 14 సంవత్సరాలు దాటిన ప్రతి బాలిక తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకో వాలని సూచించారు. చిన్న వయస్సులోనే టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సెర్వికల్ క్యాన్సర్ బారినపడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. టీకాపై ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, తల్లిదండ్రులు తమ కుమార్తెలకు వ్యాక్సిన్ వేయించేందుకు సహకరించాలని కోరారు.పాఠశాల విద్యార్థినులకు టీకా ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఆరోగ్య సంరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనగందుల లక్ష్మి సంజీవ్, ఉపసర్పంచ్ ఆకుల రాకేష్ పటేల్, ఎంఎల్‌హెచ్‌పీ అంజలి, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, భవాని, సూపర్‌వైజర్లు రమణ, సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అజయ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



మల్లాపూర్, ఆగస్టు 20 (ప్రజా కలం ప్రతినిధి) ఇటీవల కొత్త దామరాజ్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉత్కం హన్మంత్ చిన్న కుమారుడు ఉత్కం అజయ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అజయ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఉపసర్పంచ్ బద్దం హరీష్, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, బండి లింగస్వామి గౌడ్, కాటిపెల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాకలం) పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఒడిబియం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు - సంతోషిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎల్మ రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, దేవాలయ అధ్యక్షులు చాడ సురేశ్, పడిగల ప్రవీణ్, కట్కం నరేశ్, పొంపట్టి అమర్నాథ్ పాల్గొన్నారు.



# భారతదేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్, ఆగస్టు 20, ప్రజాకలం, ప్రతినిధి :

భారతదేశ భవితకు పునాది వేసింది దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో గురువారం నిర్వహించిన జయంతి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ యుగం ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. లక్షలాది మంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాలల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 కి



తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు, సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు తయారు కావాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ -ఘనంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం**




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా కలం: జగిత్యాల్ జిల్లాలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. మారుమూల గ్రామాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు.క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చరవాణికి దూరంగా ఉండి చిన్నతనం నుంచే చిన్న చిన్న ఆటల్లో పాల్గొంటూ క్రీడల్లో రాణించాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడాకారులుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. దేశం గర్వించేలా కష్టపడి క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. దేశ ప్రతిష్ఠను పెంచడంలో క్రీడాకారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా స్థాయి పోటీల్లో 1,360 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. రన్నింగ్, త్రోస్, జంప్స్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన 40 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ సీహెచ్ రమేష్, క్రీడాకారులకు బహుమతుల ప్రధాన దాత ఎంఏ బారి, వార్డు కౌన్సిలర్ సురేందర్, వసీం, అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజల్ రామ్‌దాస్, కోశాధికారి బి.కొమురయ్య, అసోసియేషన్ సభ్యులు శంకర్, రవి, కార్తీక్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్, రాజేష్, నవీన్, వెంకట్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**– ఉత్తరాఖండ్‌కు చెందిన మహిళను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగింత**

కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాకలం)

భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయి కరీంనగర్‌కు వచ్చిన ఉత్తరాఖండ్‌కు చెందిన ఓ మహిళను కరీంనగర్ రూరల్ పోలీసులు సురక్షితంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న వంతెన సమీపంలో ఈ నెల 3న రాత్రి 10 గంటల సమయంలో ఓ మహిళ ఒంటరిగా ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని మహిళను పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు.విచారణలో ఆమెను ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉధమ్‌సింగ్ నగర్ జిల్లా ఖాటీమా ప్రాంతానికి చెందిన రూపా రాథోర్ (35)గా గుర్తించారు. భర్తతో గొడవ కారణంగా నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్‌కు చేరుకున్నట్లు ఆమె పోలీసులకు తెలిపింది. మహిళ భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ఆమెను కరీంనగర్‌కు తీసుకువచ్చి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శక్తి సదన్‌లో చేర్పించారు. అనంతరం ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తమ కుమార్తె కొంతకాలంగా కనిపించకుండా పోయిందని, భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయిందని వారు



తెలిపారు. గురువారం రూపా రాథోర్ తల్లిదండ్రులు మీరాదేవి, రామ్‌గోపాల్ రాథోర్ ఉత్తరాఖండ్ నుంచి కరీంనగర్‌కు చేరుకుని రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నిరంజన్ రెడ్డిని కలిశారు. దీంతో పోలీసుల సమక్షంలో రూపా రాథోర్‌ను తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తల్లిదండ్రులు స్వస్థలానికి వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు రైలు ప్రయాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. సురక్షితంగా స్వస్థలానికి చేరుకునేలా సహకరించారు.తమ కుమార్తెను సురక్షితంగా గుర్తించి, శక్తి సదన్‌లో భద్రంగా చూసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులకు రూపా రాథోర్, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రూపా రాథోర్‌ను తల్లిదండ్రులకు అప్పగించే సమయంలో అక్కడ భావోద్వేగ వాతావరణం నెలకొంది.

# ప్రభుత్వ పాఠశాలకు 30 వేల వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ



**–కొలుముల ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో**

ధర్మారం, ఆగస్టు 20 : ( ప్రజా కలం ప్రతినిధి మండలంలోని కొత్తూరు గ్రామం లో తాను పుట్టి పెరిగిన ఊరిపై ఉన్న మమకారంతో ఎన్నారై కొలుముల దామోదర్ యాదవ్ కొత్తూరు ప్రభుత్వ పాఠశాలకు చేయూత అందించారు. గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను (నీటి శుద్ధి యంత్రం) గురువారం రోజున తన సేవా సంస్థ కొలుముల ఫౌండేషన్ తరపున బహూకరించారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొలుముల పెద్ద గంగన్న ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్యూరిఫైయర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సత్యం, ప్రైమరీ హెచ్ఎం ప్రసన్నకుమారి మాట్లా డుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శుద్ధమైన తాగునీటి సదుపాయం కల్పించడం అభినంద నీయమన్నారు. విద్యార్థుల అవసరాలకు స్పందిస్తూ దామోదర్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాఠశాలకు ప్యూరిఫైయర్ అందించిన దామోదర్ యాదవ్‌కు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దామోదర్ యాదవ్ తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బత్తిని సరిత, ఉపాధ్యా యులు, కొలుముల ఫౌండేషన్ గ్రామ అధ్యక్షులు పులకొల్ల లింగమూర్తి, వార్డు సభ్యులు కోడూరి నాగజ్యోతి కనకయ్య, పాఠశాల సీఆర్పీ బట్టు కుమారస్వామి, అంగన్ వాడీ టీచర్ తాళ్ళ విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలన ప్రతి ఒక్కరి బాధ్యత

**– నాయకులు పోలు శ్రీనివాస్..బండి రాములు**

బెల్లంపల్లి,ఆగస్టు 20(ప్రజాకలం): ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డు సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్, బండి రాములు




తెలిపారు.?బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో బూత్ నెంబర్ 86 మరియు 103 లకు సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాను బీఎల్ఓలు గురువారం ప్రదర్శనకు పెట్టారు.ఈ కార్యక్రమంలో వార్డు సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్,బండి రాములు హాజరై మాట్లాడుతూ ?వార్డులోని ప్రతి ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు,చిరునామా,వయస్సు,ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని వారు సూచించారు. జాబితాలో ఏవైనా తప్పులు,అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే,నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులను లేదా తమను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ముందుగానే తమ వివరాలను సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు.33వ వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మెట్‌పల్లిలో వనమహోత్సవం

**బస్ డిపో చౌరస్తాలో మొక్కలు నాటిన ప్రముఖులు**



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాకలం) వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని ప్రధాన ప్రాంతమైన బస్ డిపో చౌరస్తా వద్ద ఫౌంటెన్, రోడ్డు డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం, పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడేలా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డి. నాగేశ్వర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజాకలం) పట్టణంలో భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి, మెట్‌పల్లి డిపో చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డి. నాగేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**– ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

ఎండపల్లి, ఆగస్టు 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని రాజారాం పల్లి గ్రామం లో గురువారం రోజున ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకులు రాజారాంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజీవ్ గాంధి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, సూరారం సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ-శ్రీనివాస్, చర్లపల్లి సర్పంచ్ పడిదం లావణ్య-మొగిళి,రాజారాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల చంద్రమౌళి, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, గోడిశేలపేట గ్రామ శాఖ అధ్యక్షులు గోపు రాకేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, కోటిలింగాల ఆలయ ధర్మకర్త శ్రీనివాస్, ఎండపల్లి మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, నస్పూరి మల్లేశ్, ఉప్పునూటి మహేష్, క్యాతం అశోక్, సిరిమల్ల వెంకటేష్, రత్నకుమార్, దిలీప్, శేఖర్, పెద్దిరాజు, భీమయ్య, సత్తయ్య, వంశీ, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా కలం
శుక్రవారం, ఆగస్టు 21, 2026

# విద్యార్థులే హంతకులైతే ??

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జేబీ కాలనీలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. రూపారెడ్డి తన నివాసంలో ఆగస్టు 11 సాయంత్రం హత్యకు గురైన ఘటన తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ కేసులో అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రకారం, త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్ ఇంటిని లక్ష్యంగా చేసుకున్న విద్యార్థులు ముందుగానే పరిసరాలను పరిశీలించి, కత్తి, గ్లౌజులు, మాస్కులు సమకూర్చుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో విద్యార్థుల వద్ద డబ్బు గుర్తించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపాల్ మందలించిన విషయం కూడా దర్యాప్తులో ప్రస్తావనకు వచ్చింది. ఈ ఘటనను కేవలం పాఠశాల భద్రతకు సంబంధించిన సమస్యగా చూడటం సరైనది కాదు. హత్య పాఠశాలలో జరగలేదు; ప్రిన్సిపాల్ నివాసంలో జరిగింది. అయితే నిందితులు అదే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు కావడం ఈ ఘటనను విద్యార్థుల మానసిక స్థితి, కుటుంబ పెంపకం, విలువల వికాసం, సామాజిక వాతావరణం, డిజిటల్ ప్రభావం వంటి విస్తృత అంశాలతో ముడిపెడుతోంది. ఇంత చిన్న వయసులో పిల్లలు ఒక వ్యక్తిని హత్య చేయడానికి సిద్ధపడే స్థాయికి ఎలా చేరుకున్నారు అన్నదే సమాజం ఆలోచించాల్సిన అసలు ప్రశ్న. పిల్లల ప్రవర్తన ఒక్క రోజులో రూపుదిద్దుకోదు. కుటుంబం, పాఠశాల, స్నేహితుల వర్గం, పరిసర సమాజం, సామాజిక మాధ్యమాలు, వినోద ప్రపంచం వంటి అనేక ప్రభావాలు వారి ఆలోచనా విధానాన్ని క్రమంగా మలుస్తాయి. తల్లిదండ్రులు పిల్లల అవసరాలను తీర్చడమే తమ బాధ్యతగా భావించి, వారి భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి తగిన సమయం కేటాయించకపోవడం ఒక సమస్యగా మారుతోంది. మరోవైపు, కొంతమంది పిల్లలు మందలింపును మార్గదర్శకత్వంగా కాకుండా అవమానంగా స్వీకరించే పరిస్థితి కూడా కనిపిస్తోంది. క్రమశిక్షణ అవసరమే అయినా, అది గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదు. డబ్బు విషయంలోనూ పిల్లలకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఖరీదైన వస్తువులు, విలాసవంతమైన జీవనశైలి, తక్షణ సంతృప్తి వంటివి విజయానికి కొలమానాలుగా చూపించే సామాజిక వాతావరణం పిల్లలపై ప్రభావం చూపవచ్చు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల్లో కనిపించే మెరుపు ప్రపంచం వెనుక ఉన్న వాస్తవాన్ని అర్థం చేసుకునే విచక్షణ పిల్లలకు కల్పించాలి. డబ్బు సంపాదించడానికి శ్రమ, నైపుణ్యం, సమయం అవసరమని, తప్పు మార్గంలో సంపాదించినది చివరకు వ్యక్తి జీవితాన్నే నాశనం చేస్తుందని చిన్న వయసు నుంచే నేర్పాలి. ఇక్కడ తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, ఇంటర్నెట్‌లో ఎలాంటి విషయాలు చూస్తున్నారు, వారి ఖర్చుల్లో ఏమైనా అసాధారణ మార్పులు వచ్చాయా, ప్రవర్తనలో ఆకస్మిక దూకుడు లేదా ఒంటరితనం కనిపిస్తోందా వంటి విషయాలను గమనించాలి. పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం మాట్లాడటం, వారి మాటలను తీర్పు చెప్పకుండా వినడం, తప్పును చూపించేటప్పుడు వ్యక్తిత్వాన్ని అవమానించకుండా ప్రవర్తనను మాత్రమే సరిదిద్దడం అవసరం. తల్లిదండ్రుల పర్యవేక్షణ అంటే అనుమానం కాదు; అది ప్రేమతో కూడిన బాధ్యత. పాఠశాలల బాధ్యత కూడా మార్కులు, పరీక్షలు, ర్యాంకులతో ముగియకూడదు. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థుల మానసిక స్థితిని అర్థం చేసుకునే కౌన్సెలింగ్ వ్యవస్థ ఉండాలి. కోపాన్ని నియంత్రించుకోవడం, సంఘర్షణలను హింస లేకుండా పరిష్కరించడం, తిరస్కరణను తట్టుకోవడం, స్నేహ సంబంధాల్లో పరిమితులను గౌరవించడం, డిజిటల్ ప్రపంచాన్ని బాధ్యతగా ఉపయోగించడం, డబ్బు విలువను అర్థం చేసుకోవడం వంటి జీవన నైపుణ్యాలను విద్యలో భాగం చేయాలి. విద్యార్థి ప్రవర్తనలో తీవ్రమైన మార్పు కనిపిస్తే దానిని కేవలం క్రమశిక్షణా సమస్యగా కాకుండా, అవసరమైతే కౌన్సెలింగ్ అవసరమైన సంకేతంగా చూడాలి. ప్రపంచంలోని అనేక దేశాలు కూడా పాఠశాల భద్రతను కేవలం గేట్లు, కెమెరాలు, భద్రతా సిబ్బందితో పరిమితం చేయకుండా విద్యార్థుల మానసిక ఆరోగ్యం, సామాజిక--భావోద్వేగ నైపుణ్యాలు, బుల్లీయింగ్ నివారణ, ఉపాధ్యాయుల శిక్షణ, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలను కలిపి చూస్తున్నాయి. ఊణేశ్కో సూచిస్తున్న సమగ్ర పాఠశాల విధానంలో విద్యార్థి, ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, అవసరమైనప్పుడు ఆరోగ్య-శిశు సంరక్షణ వ్యవస్థలు కలిసి పనిచేయడం ముఖ్యమైన అంశం. పాఠశాల హింసను పాఠశాల గోడల మధ్య జరిగే ఘటనగా మాత్రమే కాకుండా, ఇంటి, సమాజం, ప్రయాణం, డిజిటల్ ప్రపంచంతో ముడిపడిన సమస్యగా చూడాలని ఆ సంస్థ సూచిస్తోంది. అందువల్ల విద్యాసంస్థలను నిజమైన సురక్షిత ప్రదేశాలుగా మార్చడం అంటే కేవలం భౌతిక భద్రతను పెంచడం కాదు. విద్యార్థి భయపడకుండా తన సమస్యను చెప్పగలగాలి; ఉపాధ్యాయుడిని శత్రువుగా కాక మార్గదర్శిగా చూడగలగాలి; తల్లిదండ్రులతో తన సందేహాలను పంచుకోగలగాలి. తప్పు చేసినప్పుడు శిక్షతో పాటు మార్పుకు అవకాశం లభించాలి. అదే సమయంలో తీవ్రమైన హింసాత్మక ప్రవర్తనను మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. నల్గొండ ఘటన మనకు ఇచ్చే అసలు హెచ్చరిక ఇదే. పిల్లల చేతిలో కత్తి కనిపించినప్పుడు మాత్రమే సమస్యను గుర్తిస్తే ఆలస్యమవుతుంది. వారి ఆలోచనల్లో, ప్రవర్తనలో, సంబంధాల్లో వచ్చే ప్రమాదకర మార్పులను ముందుగానే గుర్తించాలి. విలువలు నేర్పే కుటుంబం, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పాఠశాల, బాధ్యతను పెంచే సమాజం, వివేకంతో ఉపయోగించే డిజిటల్ ప్రపంచం–ఈ నాలుగూ కలిసి పనిచేసినప్పుడే పిల్లలను సురక్షితమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దగలం. పాఠశాల భద్రతకు పునాది గోడలు కాదు; పిల్లల మనసుల్లో పెరిగే విలువలు, నియంత్రణ, బాధ్యత, మానవత్వమే.

**- హెచ్.ప్రతాప్**

# జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## – బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన




జగిత్యాల ప్రతినిధి
ఆగస్టు 20 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లాను పూర్తి స్థాయిలో బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిషేధ చట్టం-2006పై సూపర్‌వైజర్లు, సీడీపీవోలు, ఎంపీఓల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లతతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను గుర్తించడం, నివారించడం, బాధిత బాలికలకు రక్షణ కల్పించడం, సంబంధిత అధికారులకు సమాచారం అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతుండటం బాధాకరమని మర్రిపల్లి చందన అన్నారు. 16 నుంచి 18 ఏళ్ల మధ్య బాలికలు గర్భం దాల్చుతున్నట్లు పీహెచ్‌సీల నుంచి వస్తున్న గణాంకాలు బాల్య వివాహాల సమస్య ఇంకా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపారు. 18 ఏళ్లలోపు గర్భం దాల్చిన మహిళల వివరాలను నిరంతరం పర్యవేక్షించి, బాల్య వివాహం జరిగిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాలని సూచించారు. బాల్య వివాహం జరిగిన తర్వాత అడ్డుకోవడం కంటే ముందుగానే అవగాహన కల్పించి నివారించడం ముఖ్యమన్నారు. బాల్య వివాహాల బాధితులను సొంత పిల్లలుగా భావించి వారికి రక్షణ, న్యాయం అందించాలని సూచించారు. జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకునే వారిని అభినందించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా చూడాలని చందన అన్నారు. ఏ బాలికైనా పాఠశాలకు దూరమైతే వెంటనే గుర్తించి తిరిగి విద్యలో కొనసాగించాలని సూచించారు. అవసరమైతే వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించే దిశగా చర్యలు చేపట్టాలని, బాలురకు చిన్ననాటి నుంచే మహిళలను గౌరవించడం, సమానత్వ భావనతో వ్యవహరించడం నేర్పించాలని సూచించారు. మహిళలపై హింస, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సమస్యలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ కట్నం, బాల్య వివాహాలు, ఇంట్లో మహిళలపై హింస తీవ్రమైన నేరాలని అన్నారు. చట్ట ప్రకారం బాలికకు కనీసం 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరగాలని తెలిపారు. సమాజంలో నెలకొన్న అభద్రతా భావం బాల్య వివాహాలకు ప్రధాన కారణాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆడపిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అత్యంత విలువైన ఆస్తి చదువేనన్నారు. బాలికలను చిన్ననాటి నుంచే ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడేలా విద్య, నైపుణ్యాలు అందించాలని సూచించారు. బాలురకు మహిళలను గౌరవించడం, సమానత్వ భావనతో వ్యవహరించడం నేర్పించాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా అనేక బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి అడ్డుకోగలిగామని తెలిపారు. బాల్య వివాహం నిర్వహించడం, సహకరించడం లేదా అందులో పాల్గొనడం చట్టపరంగా నేరమని పేర్కొన్నారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. కలెక్టర్ సహకారంతో బాల్య వివాహాల నుంచి రక్షించిన బాలికలకు ఉచిత విద్య అందిస్తున్నామని, బాలురకు విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

**సూపర్‌వైజర్ షైనీ మత్యూకు సన్మానం**

అనంతరం జిల్లా సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ షైనీ మత్యూ కుమార్తె ప్రతిభ గ్రూప్--1 ద్వారా డీఎస్పీగా ఎంపికైన సందర్భంగా అధికారులు ఆమెను సన్మానించి అభినందించారు. ప్రతిభను ఆదర్శంగా తీసుకొని బాలికలు, యువత ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, సహాయ కార్మిక కమిషనర్ సురేందర్, డీపీఆర్ఓ వి. శ్రీధర్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విజయలక్ష్మి, శ్రీనివాస్, శివకుమార్, ఎంపీఓలు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిలో సవాళ్లు ఎదుర్కొంటూ ఐక్యంగా ముందుకు సాగాలి

## - రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి
## - ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




పెద్దపల్లి,ఆగస్టు 20:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఫోటోగ్రాఫర్లు అందరూ వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ పరస్పర సహకారంతో ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి పిలుపునిచ్చారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన స్థానిక నందన గార్డెన్ లో గురువారం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి ముఖ్య అతిథిగా హాజరై ఫోటో వీడియో గ్రాఫర్స్ తో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మరియు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో వీడియో గ్రాఫర్ సభ్యులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని,స్వచ్ఛందంగా 85 మంది రక్తదానం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు తాము సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని,సామాజిక సేవా కార్యక్రమాలలో ఫోటోగ్రాఫర్లు ఎప్పుడూ ముందుంటామని వారు నిరూపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ మారుతున్న తరుణంలో ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ,వృత్తిని నమ్ముకున్న కళాకారులందరూ ఒకే తాటిపైకి రావాలని ఆకాంక్షించారు. సభ్యుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు, గుర్తింపు కార్డులు,ప్రమాద బీమా సౌకర్యాలు అందేలా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ వేదికపై ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రముఖులను,సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, అరుణ్, రాజు,మంచిర్యాల జిల్లా నాయకులు సురేష్, సాగర్,సుధాకర్,జిల్లాలోని వివిధ మండలాల,పట్టణాల సోసియేషన్ల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతోపాటు సుమారు 200 మందికి పైగా ఫోటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

## పట్టణ నూతన కమిటీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్



బెల్లంపల్లి , ఆగస్టు20 (ప్రజాకలం ప్రతినిధి)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన కమిటీని జిల్లా అధ్య క్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ వివరాలను ప్రకటించారు. అధికార ప్రతినిధిగా దేవసాని ఆనంద్, ఉపాధ్యక్షులుగా దుబాసి వెంకటస్వామి, ఎం.డి వాజిద్. ప్రధాన కార్యదర్శులుగా దెబ్బటి రమేష్, కన్నూరి వెంకటేష్, గుజ్జ రవి, కొట్టే వెంకటస్వామి, గంధం రమేష్, ఎండి జమీల్. సెక్రెటరీగా పారేపల్లి రమేష్, కేశపోయిన శ్రీనివాస్, అచ్చిన సాయికిరణ్, మరెల్లి శ్రీనివాస్, జాన్ సుందర్, ఏల్పూరి శంకర్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కాశిపాక రాజరత్నం, రాసబత్తుల వెంకటి, మంతెన కొమురయ్య, దాసరి రాజలింగు, అరకొండ మొండి, పంగ బొంద్యాలు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.

# ఐక్య పోరాటంతోనే ఉద్యోగుల డిమాండ్ల సాధన

## పీఆర్సీ, డీఏల సాధనే లక్ష్యంగా టీజీ ఈజేఏసీ మహా పోరాటం
## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నా – జిల్లా టిజీ ఈజేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్



పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా ఐక్య ఉద్యమంతో ముందుకు వెళ్తామని పెద్దపల్లి జిల్లా టిజీ ఈజేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్,సెక్రటరీ జనరల్ తూము రవీందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు,కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 206 సంఘాలతో ఏర్పడిన టిజీ ఈజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా టిజీ ఈజేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్,సెక్రటరీ జనరల్ తూము రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఉద్యమ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం జిల్లాలోని ఉద్యోగ వర్గాల సమస్యలను వివరిస్తూ జిల్లా యంత్రాంగానికి ముందస్తు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం,ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతులు చేపట్టడం,జీవో నంబర్ 25ను సవరించడం,జీవో నంబర్ 190ను అమలు చేయడంతో పాటు ఇతర పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనలో భాగంగా టిజీ ఈజేఏసీ ప్రకటించిన దశలవారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆగస్టు 27న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు,సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసనలు,సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నా నిర్వహించనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలను పెద్దపల్లి జిల్లాలో ప్రజాస్వామ్యబద్ధంగా,శాంతియుతంగా జయప్రదం చేసేందుకు అన్ని సంఘాలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు మరియు యంత్రాంగానికి ముందస్తు సమాచారం అందించినట్లు నాయకులు తెలిపారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు ఆందోళనల్లో పాల్గొనేందుకు అనుమతులు మంజూరు చేయాలని,పోలీస్ బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణ వంటి పరిపాలనా పరమైన సహకారాన్ని అందించి కార్యక్రమాలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని కోరామన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత,టీజీఓ జిల్లా కార్యదర్శి సురేష్,ట్రెజరీ ఫోరమ్ నుండి ఆడెపు శ్రీనివాస్,రాజమహేందర్, పీఏఓ ఫోరమ్ నుండి మహేందర్ రెడ్డి,మెడికల్ ఫోరమ్ నుండి శ్రీనివాస్,కమర్షియల్ టాక్స్ ఫోరమ్ నుండి భిక్షపతి, వెటరినరీ ఫోరమ్ నుండి సౌమ్య,పంచాయత్ కార్యదర్శుల అధ్యక్షుడు సంతోష్,సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు నాయిని భాగ్యమ్మ, పీఆర్టీయు అధ్యక్షులు గండు కృష్ణమూర్తి, కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్,ఎస్టీయు అధ్యక్షులు నడిపెల్లి సంతోష్ కుమార్,కార్యదర్శి మేరుగు సతీష్,యూటీఎఫ్ అధ్యక్షులు లక్ష్మణ్,టీఆర్టీఎఫ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,డీటీఎఫ్ అధ్యక్షులు రాంకిషన్ రావు,సీపీఎస్ అధ్యక్షుడు ఒల్లే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



బుగ్గారం, ఆగస్టు 20: ప్రజాకలం ప్రతినిధి

బుగ్గారం మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సగౌడ్ మాట్లాడుతూ భారతదేశాన్ని సాంకేతిక రంగానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని దేశంలో కంప్యూటర్, టెలికాం విప్లవాన్ని తీసుకువచ్చి, నేటి యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా పునాది వేశారని గుర్తుచేశారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ ప్రాధాన్యత పెంచారని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలు బదిలీ చేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, ఓయూ జేఏసీ నాయకులు కండ్లె మదన్,మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు బీర్పూర్ తిరుపతి, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, శేఖల్ల సర్పంచ్ పర్సా రమేష్, బుగ్గారం ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, సిరికొండ ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్,బత్తుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంతడ్పుల చారి, కోడిమ్యల రాజన్న, తాడెపు లింగన్న,నంది తిరుపతి, రెంటం శ్రీధర్,ఠాకుర్ సుధీర్ సింగ్, బండారి మహేష్, కుంట మహేష్, కస్తూరి మల్లేష్ సమిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేశాభివృద్ధికి రాజీవ్ సేవలు చిరస్మరణీయం

### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు
### - ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి



పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) దేశానికి ఆధునిక,సాంకేతా రంగానికి పునాదులు వేసిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద గురువారం జరిగిన వేడుకలో ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందేలా చేసి గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని తెలిపారు.రాజీవ్ గాంధీ యువతకు ఒక ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తలకు ముందున్న ప్రధాన కర్తవ్యం అని,ఇందుకోసం యువత,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,కౌన్సిలర్లు,పట్టణ,మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

### - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మంజూరైన రైల్వే అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ దక్షిణ మధ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు.ప్రజల నిధులతో మంజూరైన ప్రాజెక్టులు కాగితాలకే పరిమితం కాకుండా నేలమీద కనిపించాలని స్పష్టం చేశారు.వెయ్యి కోట్లకు పైగా విలువైన ఆర్ఓబీలు,ఎఫ్ఓబీలు,ఇతర రైల్వే అభివృద్ధి పనులకు అనుమతులు వచ్చినా క్షేత్రస్థాయిలో పనులు



ప్రారంభం కాకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.సింగరేణి బొగ్గు గనుల ద్వారా రైల్వేకు భారీగా ఫ్రైట్ ఆదాయం వస్తున్నప్పటికీ,అదే స్థాయిలో ఈ ప్రాంతానికి మౌలిక వసతులు కల్పించకపోవడాన్ని తప్పుబట్టారు.ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి స్టేషన్‌కు సుమారు రూ. 30 కోట్లతో ఆధునీకరణ పనులు,అలాగే రూ. 150 కోట్ల విలువైన పనులు పూర్తయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి హక్కుల కోసం ఢిల్లీ నుంచి క్షేత్రస్థాయి వరకు పోరాటం కొనసాగిస్తామని, మంజూరైన ప్రతి ప్రాజెక్టు ప్రారంభమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని తేల్చిచెప్పారు

## మోడల్ స్కూల్ పిల్లలకు హెచ్పీవీ వ్యాక్సిన్



పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ లో గురువారం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శ్రీచందన ఆధ్వర్యంలో 14 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ చేశారు.పాఠశాల ప్రిన్సిపల్ పోచయ్య సహకారంతో 19 మంది బాలికలకు మెడికల్ సిబ్బంది వ్యాక్సినేషన్ చేశారు.హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సినేషన్ వల్ల భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ కాన్సర్ రాకుండా నివారిస్తుందని వైద్యులు తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నందున 14 సంవత్సరాల వయసున్న బాలికలు వారందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు కోరుతున్నారు.బాలికల భవిష్యత్తు ఆరోగ్య అవసరాల దృష్ట్యా, హెచ్పివి వ్యాక్సినేషన్ చేస్తున్నట్లు డాక్టర్ శ్రీచందన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీచందన,పాఠశాల ప్రిన్సిపల్ పోచయ్య,సూపర్వైజర్లు నీరజ,సరోజ,ఏఎన్ఎం జె.సునీత,ఆశ కార్యకర్తలు స్వరూప, మమత,విద్యార్థినులు,పలువురు పాల్గొన్నారు.

## రంజిత్ గౌడ్-రమ్యల వివాహ వేడుకలో మాజీ టిస్కాబ్ చైర్మన్

### - హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మార్నేని రవీందర్ రావు తదితరులు.

ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్దన్నపేట)ఎఫ్ఎస్‌సీఎస్ ఫంక్షనల్ పరిధిలోని రెడ్డిపాలెం ఎక్స్‌రోడ్ అంబేద్కర్‌నగర్‌లో ఈగ దామోదర్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన రంజిత్ గౌడ్-రమ్యల వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పులి శ్రీను, వెంకట్, అన్వర్, అప్సర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతి రఘు,ఎంఈఓ సిరిమల్ల మహేష్
### ఊషన్నపల్లి పాఠశాల పిల్లలకు ఉచిత షూలు పంపిణీ

పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు మెరుగైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని,ప్రజలు వారి పిల్లలకు ప్రభుత్వ విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు,ఎంఈఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గంగారం గ్రామ సర్పంచి రేకుల జ్యోతి రఘు, ఉప సర్పంచి మేడి అశోక్,ఎంఈఓ సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం,చైర్మన్ పెండ్లి స్వరూప,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యలు పిల్లలకు ఉచిత షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి జ్యోతి,ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు మెరుగైన,నాణ్యమైన విద్యను అందిస్తున్నారని,ప్రజలు,పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య కంటే అధికమైన విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ విద్యా



ఫలితాలు సాధిస్తున్నామన్నారు.ఇందుకు నిదర్శనం ఊషన్నపల్లి పాఠశాలకు రెండుసార్లు జిల్లా ఛాంపియన్ స్కూల్ అవార్డు వచ్చిందన్నారు. రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ అంకిత భావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సన్మానం జరిగిందన్నారు.గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ,విద్యార్థులు అందరూ కూడా అత్యధిక మార్కులతో విజయం సాధించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాబుద్దీన్,వార్డు సభ్యులు చిక్కుల వంశీ, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,మంద శ్రీవాణి,ఎడ్ల స్రవంతి బండారి సరిత,ముసుకు మధుకర్, విద్యార్థినీ,విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు,పలువురు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వాల వైఫల్యం

### సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ - కలెక్టరేట్ ఎదుట సీపీఎం నిరసన




పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తీవ్రంగా మోసం చేస్తున్నాయని సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మండిపడ్డారు.ఈ మేరకు నిరుద్యోగ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ఉద్యోగ భర్తీ హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని,ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, డీఎస్సీ, పోలీస్ తదితర నియామకాలను నిర్ణీత కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని, నోటిఫికేషన్ల లో జాప్యం వల్ల వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు ప్రత్యేక సడలింపు ఇవ్వాలని కోరారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమ వుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్,స్టడీ మెటీరియల్, హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఏటా ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని, రైల్వే, బ్యాంకింగ్, పోస్టల్,రక్షణ రంగాలతో పాటు ఇతర కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయా లని కోరారు.నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలు, అవక తవకలను అరికట్టి పూర్తి పారదర్శకత పాటించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ హామీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని స్పష్టం చేశారు.అనంతరం నిరుద్యోగుల సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్, జి.జ్యోతి, జిల్లాల ప్రశాంత్, మొదంపల్లి శ్రావణ్,ఆర్ల సందీప్, శ్రీనివాస్ రెడ్డి,కుమ్మరి నవీన్,ఆది కృష్ణ,బర్లా రాకేష్, సూరజ్, రాహుల్, లక్ష్మణ్,మారుతి,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి!

### పార్టీ సిద్ధాంతాలు.. కార్యకర్తలే బలం - జనసేన పోస్టర్ ఆవిష్కరణ
### -భారీగా తరలిరావాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ బర్ల శివ పిలుపు

వర్ధన్నపేట, ఆగస్టు 20 (ప్రజాకలం ప్రతినిధి): జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 22న జిల్లా కేంద్రం లో నిర్వహించనున్న జనసేన పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బర్ల శివ పిలుపునిచ్చారు.వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో గురువారం జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను బర్ల శివ ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి జనసేన సైనికుడిపై ఉందన్నారు.జిల్లా కేంద్రంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై రాష్ట్ర నాయకులు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంతాలూరు, ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్



నాయుడు తదితర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి జనసేన వీర మహిళలు, జనసేన సైనికులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బర్ల శివ కోరారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఆత్మీయ సమ్మేళనం ఒక వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు.కార్యకర్తల ఐక్యత, సమష్టి కృషితో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### యువతకు మార్గదర్శిగా నిలిచిన మాజీ ప్రధాని -ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు



ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్ /వర్దన్నపేట) భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలను వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ.. అతి చిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో పునాదులు వేశారని అన్నారు. టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి దేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీదేనని అన్నారు. నవోదయ విద్యాలయాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేశారని కొనియాడారు. దేశంలో శాంతి,మత సామరస్యం,జాతీయ సమగ్రతను కాపా డుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. రాజీవ్‌గా ంధీ ఆశయాలు, ఆలోచనలను నేటి తరానికి చేరవేసి.. ఆయ న కలలు కన్న ఆధునిక, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణా నికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవో లు దేవస్థాన చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, కౌన్సిలర్లు పాపారావు, వాణి కుమారస్వామి, కిమానాయక్,సర్పంచులు,మాజీ కౌన్సి లర్లు,సీనియర్‌నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పస్తం నారాయణ- అంజలి కుమారుడు రాజ్ కుమార్- నందిని వివాహ మహోత్సవానికి సంక్షేమశాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతన



వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు , కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీఎన్జీవో నాయకులకు ల్యాబ్ టెక్నీషియన్ల సన్మానం



పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నాయకులు అందిస్తున్న తోడ్పాటు,భరోసా పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు లభించిన నిజమైన అదృష్టం అని జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం నాయకులు కొనియాడారు.తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వీరగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు,జెఏసి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్,కార్యదర్శి ఐ.రెడ్డి సందీప్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.జిల్లాలో ల్యాబ్ టెక్నీషియన్లు ఎదుర్కొంటున్న ప్రతి చిన్న సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,నాయకత్వం ఇస్తున్న ధైర్యం తమలో మరింత పనిచేసే ఉత్సాహాన్ని నింపుతోందని వారు కృతజ్ఞతలు తెలిపారు.ల్యాబ్ టెక్నీషియన్ల పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా,వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ల జిల్లా అధ్యక్షులు ఊర కృష్ణ కుమార్, కార్యదర్శి సిద్ధ మధు,సంఘ బాధ్యులు పిట్టల శ్రీనివాస్,సంపత్ రెడ్డి,సుజా వొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన వైద్యం

### - గోదావరిఖని ఆసుపత్రిలో 40 మంది వైద్య సిబ్బంది నియామకం - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ఆగస్టు 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన 1 ప్రొఫెసర్,17 అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు,3 సీనియర్ రెసిడెంట్లు,19 ట్యూటర్లతో కలిపి మొత్తం 40 మంది వైద్య సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



వెల్లడించారు.సైకియాట్రీ ప్రొఫెసర్‌గా డా.పవన్ కుమార్,పీడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా డా.క్యాసా శ్రీనివాస్,ఈఎండీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా డా.నాగి రెడ్డితో పాటు జనరల్ మెడిసిన్, ఎఫ్ఎంటీ,పీడియాట్రిక్స్,ఎమర్జెన్సీ మెడిసిన్, ఆర్థోపెడిక్స్,ఓబీజీవై,యూరాలజీ,ఫార్మకాలజీ,బయోకెమిస్ట్రీ,ఆఫ్తాల్మాలజీ,కమ్యూనిటీ మెడిసిన్ విభాగాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు మరియు వివిధ శాఖలకు సంబంధించి 19 మంది ట్యూటర్లను ఈ నియామకాల్లో భర్తీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కొత్తగా నియమితులైన వైద్య సిబ్బంది అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

## జాతీయ జెండాకు అవమానం.. మాజీ ఎమ్మెల్యేపై కేసు

### - అంబేద్కర్ విగ్రహం వద్ద తలకిందులుగా జెండా ఎగురవేత
### - మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుతో కేసు నమోదు



ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్దన్నపేట) స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేసిన ఘటన వర్ధన్నపేట పట్టణంలో వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు ఆయన వెంట ఉన్న మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగురవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. జాతీయ జెండా గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించారంటూ ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ విషయాన్ని అధికారులు సీరియస్‌గా పరిగణించినట్లు తెలుస్తోంది. వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

జెండా గౌరవంపై చర్చ... దేశ స్వాతంత్ర్యానికి ప్రతీకగా భావించే జాతీయ పతాకాన్ని ఎగురవేసే సమయంలో నిర్దేశిత నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి సమక్షంలోనే ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. జాతీయ పతాకాన్ని ఎగురవేసే విషయంలో కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వర్గం నుంచి ఏదైనా వివరణ వెలువడిందా, పోలీసుల కేసులో ఏయే సెక్షన్లు నమోదు చేశారన్నది అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. కేసు దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## షెడ్యూల్ కులాల ఎస్‌డీఎఫ్ ప్రగతి పద్దు పై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 20:

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన షెడ్యూల్ కులాల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) ప్రగతి పద్దు పై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొని, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్ కులాల లబ్ధిదారులకు అమలు చేస్తున్న పథకాలు, వాటి కింద ఖర్చు చేసిన నిధులు, లబ్ధిదారుల వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలపై ప్రజలకు తగిన అవగాహన లేదని అన్నారు. ఆయా పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత ఎక్కువ మంది షెడ్యూల్ కులాల లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అమలవుతున్న వివిధ పథకాల కింద ఎంతమంది షెడ్యూల్ కులాల లబ్ధిదారులు ప్రయోజనం పొందారో జిల్లా వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు, టీబీ రోగులకు పోషకాహారం అందించడం తదితర కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వివరాలు సమర్పించారు. సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర సామాజిక భద్రతా పింఛన్ల ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ఏప్రిల్ నుంచి జూలై 2026 వరకు వివిధ పథకాల కింద లబ్ధిదారులకు నిధులు అందించినట్లు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ద్వారా మధ్యాహ్న భోజన పథకానికి కేటాయించిన నిధుల వినియోగం, లబ్ధి పొందుతున్న విద్యార్థుల వివరాలను అధికారులు వెల్లడించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పథకం ద్వారా భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష, శానిటరీ కార్డులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన నిధులు, పనుల పురోగతిపై కూడా వివరించారు. ఉద్యానవన శాఖ అధికారులు నేషనల్ హార్టికల్చర్ మిషన్ కింద కేటాయించిన నిధులు, విత్తనాల పంపిణీ, రైతులకు అందించిన సహాయం గురించి వివరించారు. రైతు భరోసా పథకం కింద జిల్లాలోని ఎస్సీ రైతులకు అందుతున్న ప్రయోజనాలపై కూడా సమీక్ష జరిగింది. మత్స్యశాఖ ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాల పంపిణీకి సంబంధించిన ప్రక్రియను అధికారులు వివరించారు. మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అర్హతలు ఉన్నవారిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఎస్సీ ప్రాంతాల్లో చేపడుతున్న సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతుల పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి, నిధులను సకాలంలో వినియోగించాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, లా గ్రాడ్యుయేట్లకు స్టైపెండ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, పోటీ పరీక్షలకు కోచింగ్ తదితర పథకాల అమలుపై అధికారులు వివరించారు. లా గ్రాడ్యుయేట్లకు ప్రాక్టీస్ కోసం నెలవారీ ఆర్థిక సహాయం, పుస్తకాల కొనుగోలుకు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హులైన ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. పోటీ పరీక్షలకు ఐదు నెలలపాటు అందిస్తున్న కోచింగ్‌లో ఎస్సీ విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. సామాజిక భద్రత, న్యాయ సహాయం కింద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అందిస్తున్న పరిహారం, అంతర్‌కుల వివాహాలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షించారు. అట్రాసిటీ కేసుల్లో అర్హులైన బాధితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని అధికారులు తెలిపారు. పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి 2025-26 విద్యా సంవత్సరంలో నమోదైన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో ధ్రువీకరించిన దరఖాస్తులు, కళాశాల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులు సమర్పించారు. 2026--27 విద్యా సంవత్సరానికి కూడా దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో బయోమెట్రిక్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అనేది కేవలం ఒకే శాఖకు సంబంధించిన పథకం కాదని, వివిధ శాఖల ద్వారా అమలయ్యే పథకాల్లో ఎస్సీ వర్గాలకు కేటాయించిన నిధుల వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత అన్ని శాఖలపై ఉందని తెలిపారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలకు, అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పథకాలు, వాటికి కేటాయించిన బడ్జెట్, ఇప్పటివరకు జరిగిన ఖర్చు, లబ్ధిదారుల సంఖ్య, పెండింగ్‌లో ఉన్న అంశాలపై స్పష్టమైన నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. తదుపరి సమీక్ష సమావేశానికి ముందుగానే సంబంధిత వివరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్‌డీఎఫ్ నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలను ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకుని చేపట్టాలని, గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి,పురోగతిపై క్రమంతప్పకుండా నివేదికలు సమర్పిం చాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ నరసింహులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి సునీత, గృహనిర్మాణ శాఖ అధికారి ఉపేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఉద్యవన శాఖ అధికారి, వేణుగోపాల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏ. శ్రీనివాసులు, విద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోండ్వాన న్యాయ కళాశాల సాధన పాదయాత్రకు ఎటపాక ఆదివాసీ సంక్షేమ పరిషత్ టాప్ టెన్ విభాగాల మద్దతు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 20:

చర్ల నుంచి భద్రాచలం వరకు చేపట్టిన పాదయాత్ర గోండ్వాన న్యాయ కళాశాల సాధన పాదయాత్రకు ఎటపాక ఆదివాసీ సంక్షేమ పరిషత్ టాప్ టెన్ విభాగాల మద్దతు ఉంటుందని ఎటపాక మండల కేంద్రంలో గోండ్వాన సంక్షేమ పరిషత్ నాయకుడు సొందే వీరయ్యకు ఎటపాక మండల కేంద్రం చేరుకోవటంతో వారికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ 3898/90 ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కంగాల కోటేశ్వరరావు, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాల ప్రత్యేక చట్టాలపై ఆదివాసీ యువతకు అవగాహన కల్పించేందుకు, న్యాయపరమైన హక్కుల కోసం పోరాడేందుకు గొండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు ఎంతో అవసరమని నాయకులు తెలిపారు. ముఖ్యంగా పీసా చట్టం, 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం తదితర చట్టాలను షెడ్యూల్ ప్రాంతాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా భూములు, ఇళ్లు, వ్యవసాయం, జీవనోపాధి కోల్పోయిన ఆదివాసీ కుటుంబాలకు కేవలం పునరావాసం కల్పించడం మాత్రమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా సమగ్ర పరిహారం, పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం చట్టాలు కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలి. పీసా, 1/70, అటవీ హక్కుల చట్టాల అమలుతోనే షెడ్యూల్ ప్రాంతాల ఆదివాసులకు నిజమైన న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గొండ్వానా న్యాయ కళాశాల సాధన పాదయాత్రకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ 3898/90 మరియు ఆదివాసీ టాప్ టెన్ టీం తరఫున భవిష్యత్తులో కూడా పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనెం శ్రీకాంత్, పూనెం కార్తీక్,తుర్రం అర్జున్,పూనెం సురేష్, పూనెం ముద్దరాజు,, సరియం రాంబాబు, కోర్స వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు

## దేవిలాల్ తండాలో అంబరాన్నంటిన తీజ్ పండగ వేడుకలు

(వరంగల్/పర్వతగిరి)ఆగస్టు 20, ప్రజాకలం ప్రతినిధి

భారతీయ సంస్కృతిలో పండుగంటే కేవలం పిండివంటలు, కొత్త బట్టలు మాత్రమే కాదు, అది ప్రకృతితో మమేకమయ్యే ఒక మహోత్సవం. అందులోనూ గిరిజన జీవన విధానం, వారి ఆచారాలు అడుగడుగునా ప్రకృతి ఆరాధననే చాటుతుంటాయి. బంజారుల (లంబాడీల) ఆత్మబంధానికి, అచ్చమైన సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన 'తీజ్' పండుగ వేడుకలు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని దేవిలాల్ తండ లో అత్యంత కనుల పండుగగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయని మాజీ వార్డు సభ్యులు గుగులోతు వీరన్న తెలిపారు.

**తొమ్మిది రోజుల తపస్సు**

మొలకల సాగు గిరిజన సాంప్రదాయంలో 'తీజ్' కేవలం ఒక పండుగ కాదు, ఇదొక పెద్ద తంతు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఈ వేడుకలను అత్యంత నిష్ఠతో నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో తండాలోని పెండ్లి కాని యువతులు ప్రధాన కర్తలుగా వ్యవహరిస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూజా కార్యక్రమంలో భాగంగా, యువతులు స్వచ్ఛమైన మట్టిని సేకరించి, వెదురు బుట్టల్లో నవధాన్యాలను (ముఖ్యంగా గోధుమలను) విత్తుతారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో నిష్ఠతో నీరు పోస్తూ, ఆ మొలకలు (తీజ్) పచ్చగా ఎదిగేలా కంటికి రెప్పలా కాపాడుకుంటారు. ఈ తొమ్మిది రోజులూ తండాలోని యువతులు ఉపవాసాలు ఉంటూ, సేవ్‌లాల్ మహారాజ్‌ను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు.



**కంక బుట్టల ప్రత్యేకత**

పెళ్లికాని యువతుల ఆకాంక్షలుతీజ్ ఉత్సవంలో ఏర్పాటు చేసే కంక బుట్టల సంఖ్య తండాలోని, అలాగే పండుగకు హాజరయ్యే బంధువుల పెళ్లికాని ఆడపడుచుల సంఖ్యకు సమానంగా ఉంటుంది. ప్రతి కంక బుట్టను ఒక పెళ్లికాని కన్యకు ప్రతిరూపంగా భావిస్తూ ఆమె శుభ భవిష్యత్తు, సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, బంజారా సమాజ సంక్షేమానికి ప్రతీకగా పూజిస్తారు. తొమ్మిది రోజుల తీజ్ వ్రతాన్ని ఆచరించే పెళ్లికాని ఆడపడుచులు తమకు మంచి జీవిత భాగస్వామి లభించాలని దేవతలను, ప్రకృతిని మనసారా ప్రార్థిస్తారు. ఈ కార్యక్రమంలో గూగులోతు బాలు, గుగులోతు యాకుబ్, గుగులోతు సుధాకర్, గుగులోతు చందు, లావుడియా విజేందర్, గూగుల్ లోతు బిక్షపతి, భరత్, గురు, తండా ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలకు భయపడాల్సిన అవసరం లేదు

ఖమ్మం ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ప్రస్తుతం అత్యాధునిక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని , ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ప్రమాదకరమనే అపోహను ప్రజలు వీడాలని యశోద ఆసుపత్రి సోమాజిగూడ శాఖకు చెందిన థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి అన్నారు . గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ థొరాసిక్ సర్జరీ అంటే కేవలం గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స కాదని , గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలను కార్డియో థొరాసిక్ సర్జరీగా పిలుస్తారని తెలిపారు . ఊపిరితిత్తులు , ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సలకు ప్రత్యేకంగా థొరాసిక్ సర్జరీ అనే విభాగం ఉందన్నారు . ముఖ్యంగా కొవిడ్ తర్వాత ఊపిరితిత్తుల వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పారు . ఊపిరితిత్తులకు సంబంధించిన అనేక సమస్యలకు ప్రస్తుతం ప్రత్యేక శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు . యశోద ఆసుపత్రి సోమాజిగూడలో పల్మనాలజీ , థొరాసిక్ సర్జరీ సేవలను 24 గంటలూ అందిస్తున్నామని చెప్పారు . అదేవిధంగా ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్‌ప్లాంట్) సేవలను కూడా ప్రారంభించామని , ఇప్పటికే విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి పలువురు రోగులు కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారని వివరించారు . ఎండ్ స్టేజ్ లంగ్ డిసీజ్‌తో బాధపడుతున్న వారికి ఊపిరితిత్తుల మార్పిడి కొత్త జీవితాన్ని అందించే అవకాశముందని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు . ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజెస్ , ధూమపానం కారణంగా వచ్చే సీఓపీడీ వంటి వ్యాధుల్లో ఒక దశ తర్వాత ఊపిరితిత్తుల పనితీరు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని చెప్పారు . అలాంటి రోగులు శ్వాస తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతూ, ఆయాసంతో జీవన్మరణ పరిస్థితిని ఎదుర్కొంటారని, వారికి లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు . క్షయ వ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో కొంత భాగం దెబ్బతినడం, దగ్గులో రక్తం పడటం , ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యలకు కూడా శస్త్రచికిత్స అవసరం కావచ్చని తెలిపారు . ప్రస్తుతం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఆధునిక పద్ధతుల్లో శస్త్రచికిత్సలు చేస్తున్నామని చెప్పారు . మినిమల్ ఇన్వేసివ్ థొరాసిక్ సర్జరీ ద్వారా చిన్న కోతలతోనే ఊపిరితిత్తుల్లోని వ్యాధిగ్రస్త భాగాన్ని తొలగించే అవకాశం ఉందన్నారు . సాధారణంగా ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల పరిమాణంలో చిన్న కోతలతో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు . దీనికి మరింత



ఆధునిక రూపంగా రోబోటిక్ థొరాసిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చిందని , యశోద ఆసుపత్రిలో ఈ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు . గతంలో ఊపిరితిత్తుల శస్త్రచికిత్స అంటే చాలా ప్రమాదకరమని భావించి రోగులు భయపడేవారని , ప్రస్తుతం ఆధునిక వైద్య సాంకేతికతతో ఈ శస్త్రచికిత్సలు సురక్షితంగా నిర్వహించగలుగుతున్నామని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు . సూర్యాపేట , ఖమ్మం ప్రాంతాల నుంచి కూడా పలువురు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు . ప్రజలకు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉంటే భయపడకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు . కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల్లో ఎవరికైనా ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఉంటే ఈ సమాచారాన్ని వారికి చేరవేయాలని మీడియా ప్రతినిధులను కోరారు.

ఊపిరితిత్తుల శస్త్రచికిత్సలు ఇకపై భయపడాల్సినంత ప్రమాదకరమైనవి కావు . ఆధునిక మినిమల్ ఇన్వేసివ్ , రోబోటిక్ థొరాసిక్ సర్జరీలతో సురక్షితంగా చికిత్స అందించవచ్చు . అవసరమైన రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కూడా సాధ్యమే. సరైన సమయంలో నిపుణులను సంప్రదిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చు" అని డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో యశోదా ఆసుపత్రి సీనియర్ మేనేజర్ శ్రీధర్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## మున్సిపల్ కార్మికులకు సెలవుల జీవో సీఐటీయూ పోరాట ఫలితమే

### నాగర్‌కర్నూల్‌లో మున్సిపల్ మేనేజర్‌కు జీవో సర్క్యులర్ అందజేసిన సీఐటీయూ నాయకులు, కార్మికులు

నాగర్‌కర్నూల్ ఆగస్టు 20 (ప్రజా కలం ): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహించిన పోరాటాల ఫలితంగానే మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు, నెలసరి సెలవులు, క్యాజువల్ సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందని సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య అన్నారు. గురువారం నాడు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి మున్సిపల్ మేనేజర్‌కు ప్రభుత్వ సర్క్యులర్ జీవోను అందజేశారు. ఈ సందర్భంగా పొదిల రామయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మున్సిపల్ కార్మికులు ఎలాంటి సెలవులు లేకుండా, పండుగలు, శుభకార్యాలకు కూడా దూరంగా ఉంటూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహించిందని, ఆ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం సెలవులకు సంబంధించిన జీవోను విడుదల చేసిందని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోను అధికారులు వెంటనే అమలు చేసి కార్మికులకు సెలవుల ప్రయోజనాలను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ, పీఎఫ్, ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వెంకటయ్య, సైదయ్య, శ్రీనివాసులు, చిట్టెమ్మ, కవిత, బంగారమ్మ, వేదవతి, మణెమ్మ, నరసమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఆరోపణలు.. సమగ్ర విచారణకు డిమాండ్

### - ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలి: రంజిత్ కుమార్



జోగులాంబ గద్వాల జిల్లా, ఆగస్టు 20 (ప్రజా కలం): ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులైన నిరుపేదలను పక్కనపెట్టి, ఇప్పటికే ఇళ్లు ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ఉప సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ ఆరోపించారు. మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలో లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్లు లేని నిరుపేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, పక్కా ఇళ్లు ఉన్న వారిని కూడా లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ఆరోపించారు. లబ్ధిదారుల ఎంపికపై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. మల్దకల్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై రేపు జిల్లా కలెక్టర్‌ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## దేశాన్ని ఐటీ రంగంలో ప్రపంచస్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ విశేష కృషి

### రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్



మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 20:

హన్వాడ: హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్. ఉపాధ్యక్షులు గండిడి నరసింహులు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించే క్రమంలో ఓటు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీ ప్రభుత్వానిదేనని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలో సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి బలమైన పునాదులు వేసి, దేశాన్ని ఐటీ రంగంలో ప్రపంచస్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో:- గ్రామ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్‌బ షబ్బీర్ హుస్సేన్, జిల్లా కోఆర్డినేటర్ జె.వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, మాజీ సర్పంచ్ సత్యం,గ్రామ అధ్యక్షుడు వి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ బైకని అంజమ్మ రాములు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాములు, మాజీ ఎంపిటిసి దాసరి ఆంజనేయులు, మంతటి రాములు దాసరి వెంకటయ్య, జిల్లెలు చంద్రశేఖర్,సర్పంచ్ శీను నాయక్,11 వార్డ్ నెంబర్ కృష్ణయ్య గౌడ్, శంకర్ నాయక్,వి రమేష్, 21వ బూత్ బి ఎల్ ఏ శేఖర్ గౌడ్,22వ బూత్ బి ఎల్ ఎ సి రాములు, కావలి శీను, నెత్తి చంద్రయ్య,ఎండి కలీం, మోహన్, మంగలి నరేష్ కుమార్,,ఐ పాషా, మహబూబ్ షా,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# రోడ్డుకు అడ్డుగా ఉన్నచెట్లును తొలగించిన ఆటో జేఏసీ



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఆగస్టు 20:

ఎటపాక మండలంలోని సెంటాన్స్ నుండి గుండాల కాలనీ, కే ఎన్ పురం వరకు మూడు కిలోమీటర్ల దూరం రహదారిలో పిచ్చిచెట్లు, ముళ్ల కంపలు,కంప చెట్లు దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంకిగా మారాయి. రోడ్డుపైకి చెట్ల కొమ్మలు వ్యాపించడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తరచూ పలుసార్లు ప్రమాదాలు జరుగుతూ వాహన దారులు ఎదురెదురుగా వస్తూ ఢీ కొన్న చ సంఘటనలు చాలా జరిగాయి.

చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వ్యాపించడంతో వాహనదారులకు దారి కనిపించక ఇటు వాహనదారులు, అటు ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్మం. శంకర్,స్పందించి సొంత ఖర్చులతో యూనియన్ సభ్యులతో కలసి రోడ్డుకు ఇరువైపులా రహదారిపై వ్యాపించి ఉన్న పిచ్చి మొక్కలను, ముండ్ల చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది . దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్మం శంకర్ కు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రూపా రెడ్డి మరణం తెలంగాణ విద్యా రంగానికి తీరని లోటు

### సంతాప సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు

మల్హర్, ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి... నల్గొండ జిల్లా నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి అకాల మరణం విద్యా రంగానికి తీరని లోటని జయశంకర్



భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని శ్రీ సాయివాణి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు పేర్కొన్నారు. రూపా రెడ్డి మృతికి సంతాపంగా శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరమనేని సంపత్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యా వ్యవస్థలో ఆమె చేసిన సేవలు ఎనలేనివని కొనియాడుతూ, తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని సంపత్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్హర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



మల్హర్, ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి... మల్హర్ రావు మండలం కొయ్యూరులో భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ సాంకేతిక రంగానికి, యువతకు ఓటు హక్కు కల్పనకు రాజీవ్ గాంధీ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్హర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మల్హర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, చిన్న తూండ్ల సర్పంచ్ గడ్డం క్రాంతి, వల్లెంకుంట సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, కొండంపేట సర్పంచ్ బెల్లంకొండ జోష్ణ సరీన్ రావు, ఇప్పలపల్లె సర్పంచ్ అబ్బినేని లింగస్వామి, మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం పోచయ్య, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్ కు ఘనంగా సన్మానం

మల్హర్, ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి... మల్హర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు చిన్నతూండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ ఆధ్వర్యంలో గురువారం కొయ్యూరు లో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షుడిగా జంగిడి శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని గడ్డం క్రాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండంపేట సర్పంచ్ బెల్లంకొండ జోత్స్న సరీన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, రవి తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## వనమహోత్సవం కార్యక్రమ ఏర్పాట్లపై

# అదనపు కలెక్టర్ సమీక్ష

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 20:

ఈ నెల 25 న నిర్వహించనున్న 'వనమహోత్సవం' కార్యక్రమ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ గురువారం వివిధ శాఖల జిల్లా అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణ కోసం వివిధ శాఖలు చేపడుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హరితవనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ కు మొక్కలు నాటే కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంలో వనమహోత్సవం కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ నొక్కి చెప్పారు. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా చూడాలని అధికారులకు సూచించారు.మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలను



గుర్తించడం, మొక్కల లభ్యత మరియు పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయడం, అలాగే నాటిన మొక్కల సంరక్షణ మరియు నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయడం , నివేదించడం యొక్క ఆవశ్యకతను కూడా అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి, వనమహోత్సవం కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతమైన కార్యక్రమంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

## పాడి రైతులు పెంచిన పాల ధరలను

# సద్వినియోగం చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 20:

విజయ డైరీ పెంచిన పాల ధరల కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తాపాడి రైతులు పెంచిన పాల ధరలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తాలిపాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విజయ డైరీ పాల కొనుగోలు ధరలను పెంచిందని, పెంచిన ధరలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని విజయ డైరీ పాల సేకరణ కేంద్రాల్లో పాలు విక్రయించి ఆర్థికంగా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.

గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తన ఛాంబర్ లోవిజయ డైరీ పాడి రైతులకు పెంచిన పాల కొనుగోలు ధరలకు సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్, డైరీ డెవలప్‌మెంట్ డి. సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ, విజయ డైరీ గేదె పాల కొనుగోలు ధరను లీటరుకు రూ. 6, ఆవు పాల కొనుగోలు ధరను లీటరుకు రూ. 2 చొప్పున పెంచినట్లు తెలిపారు. పెంచిన ధరలు 16.08.2026 నుంచి అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. పాడి రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ప్రతి 15 రోజులకు పాల బిల్లుల చెల్లింపు, పాడి పశువులకు బీమా సౌకర్యం, తక్కువ ధరకే నాణ్యమైన పశుదాణా, పశుపోషణకు అవసరమైన కాల్షియం, మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందులు, గడ్డి విత్తనాలను విజయ డైరీ ద్వారా అందిస్తున్నట్లు డీడీ తెలిపారు.అదేవిధంగా పాడి పశువుల కొనుగోలుకు యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాడి రైతులు మధ్యవర్తులు, ఇతర ప్రైవేటు డైరీలకు పాలు విక్రయించి నష్టపోకుండా విజయ డైరీ పాల సేకరణ కేంద్రాల్లోనే పాలు విక్రయించాలని, తద్వారా పెంచిన పాల ధరలతో పాటు విజయ డైరీ అందిస్తున్న ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని డీడీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివానంద స్వామి, డి ఆర్.డి.ఓ నర్సింహులు, డైరీ మేనేజర్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల,సి.సి.కుంట మండలంలో నీటి సంరక్షణకు చేపట్టిన ఫాం పాండ్స్,ఆయిల్ ఫాం తోటలు పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 20:

కౌకుంట్ల మండలంలోని ముచ్చింతల గ్రామంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ కుంటలు, ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంగా, అదనపు కలెక్టర్ వ్యవసాయ కుంటల పురోగతి స్థితిగతులను సమీక్షించారు; అలాగే వాటి అమలు, వినియోగం మరియు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చిం చారు. ఆయన ఆయిల్ పామ్ తోటలను కూడా పరిశీలించి, రైతులు అనుసరిస్తున్న సాగు పద్ధతులను సమీక్షించారు. నీటి సంరక్షణకు , రైతులకు సాగునీటి సదుపాయాలను మెరుగుపరచడానికి వ్యవసాయ కుంటల సమర్థవంతమైన వినియోగం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ నొక్కి చెప్పారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి మరియు మెరుగైన ఉత్పాదకతను సాధించడానికి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మద్దతును అందించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం, అదనపు కలెక్టర్ సి.సి. కుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలోని వ్యవసాయ కుంటలను పరిశీలించి, వాటి స్థితిగతులు మరియు వినియోగాన్ని



సమీక్షించారు. వ్యవసాయ కుంటల సరైన నిర్వహణను నిర్ధారించాలని, అలాగే నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులను నిశితంగా పర్యవేక్షించాలని మరియు ఈ కార్యక్రమాల ప్రయోజనాలు రైతులకు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.ఆయన తో పాటు ఎం.పి.డి. ఓ మండల అధికారులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి పతనం మొదలైంది

### - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

### - కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్



నాగర్ కర్నూల్ ఆగస్టు 20 (ప్రజాకలం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తోందని మర్రి జనార్ధన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను పేద ప్రజల వివాహాలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను నిలిపివేయడం దారుణమని ఆగ్రహం చెందారు ఈ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ నుంచి భారీగా కొనసాగిన నిరసన మహాధర్నా ర్యాలీ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని వినతి పత్రం అందజేశారు ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాలకు ఆర్థికంగా అండగా నిలిచే కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను నిర్వీర్యం చేయడం దారుణం అని విమర్శించారు పేదల సంక్షేమం కోసం గతంలో అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని సంక్షేమ పథకాలను నిలిపివేస్తే పేద మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అని ఆవేదన చెందారు ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆరోపించారు తన పిలుపుతో పెద్ద సంఖ్యలో మహిళలు ప్రజలు నిరస కార్యక్రమానికి తరగా రావడం ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనం అన్నారు ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చట్టాల పరిరక్షణ రాజకీయ చైతన్యమే ఎల్ హెచ్ పి ఎస్ లక్ష్యం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా గుగులోత్ రమేష్ నాయక్ నియామకం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగస్టు 20:(ప్రజా కలం న్యూస్)

నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా గుగులోత్ రమేష్ నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో



ముఖ్యఅతిథిగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబాల్ నాయక్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా గుగులోత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ లంబాడి, గిరిజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. లంబాడి, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తూ, గిరిజన చట్టాల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలు చేస్తానని, లంబాడీలను రాజకీయ చైతన్యం వైపు నడిపించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మోహన్ నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ నరేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రాందాస్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల అధ్యక్షులు , స్థానిక సర్పంచ్ వాసం శ్రీకాంత్, వాసం సుస్మిత

ఆళ్లపల్లి, ఆగస్టు 20 (ప్రజాకలం): భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆళ్లపల్లి మండల అధ్యక్షులు వాసం శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ అభివృద్ధి, ఆధునికీకరణతో పాటు యువతకు మెరుగైన భవిష్యత్తును అందించాలనే దూరదృష్టితో ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ముఖ్యంగా దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువతను దేశ భవిష్యత్తుకు ప్రధాన శక్తిగా భావించి, వారికి సాంకేతిక పరిజ్ఞానం, విద్యా అవకాశాలు అందేలా ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటి భారతదేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశాభివృద్ధిపై ఆయన కన్న కలలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన చూపిన అభివృద్ధి బాటలో ముందుకు సాగుతూ ప్రజాసేవకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ఎప్పటికీ మరువలేమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నులకతాటి శ్రీనివాస్, వాసం శ్రీనాథ్, తులం ముత్తిలింగం, భరత్, తులం శ్రీనివాస్, బూరుగడ్డ నాగేష్, సమ్మయ్య, బొబ్బిలి జీవన్, సత్తార్, కామెర్ల భద్రయ్య, రేడిమళ్ల రాజు, నిట్ట ప్రతాప్, పానుగంటి మంగ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల స్థలాలను కబ్జా చేస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

### రజక సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయితు బాపు

మల్హర్, ఆగస్టు 20 ప్రజాకలం ప్రతినిధి...

మల్హర్ రావు మండలం ఇప్పలపల్లిలో రజకులకు కేటాయించిన ధోబీఘాట్, ఇండ్ల స్థలాలను కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారని రజక సంఘం జిల్లా అధ్యక్షులు అయితు బాపు ఆరోపించారు. గురువారం ఇప్పలపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో ధోబిగడ్డ వద్ద ఉన్న బోరుబావిలో రాళ్లు వేసి నీళ్లు రాకుండా చేశారని, ఆ రజకులకు కేటాయించిన దొబిగడ్డ భూమిని పొలంగా మార్చుకున్నారని రజకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెనుగొండ లచ్చయ్య, సమ్మయ్య, పోచయ్య, మల్లయ్యలకు చెందిన ఇండ్ల స్థలాలు ఇరుకుగా ఉన్నాయని పేర్కొన్నారు. అక్కడ ఉన్న 5 గుంటల రజకుల భూమిని ప్రస్తుత ప్రజాప్రతినిధులు మహిళా సంఘానికి కేటాయించాలని చూస్తున్నారని మండిపడ్డారు. అధికారులు స్పందించి రజకులకు పట్టాలు ఇచ్చి వారి భూమిని వారికి అప్పగించాలని, లేనిపక్షంలో రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



### ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా

# కూసుమంచిలో కొవ్వొత్తుల ర్యాలీ

**- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భారీ నిరసన**

**- ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు టిఆర్ఎస్ ఏంఏపిలుపు.**



పాలేరు ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోనే గురువారం నల్గొండలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ( టిఆర్ఎస్ ఏంఏ) ఇచ్చిన పిలుపులో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలు రూపారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ హత్యను తీవ్రంగా ఖండించారు. విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని కలచివేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**విద్యా రంగంపై దాడిని ఖండించాలి**

కూసుమంచి గ్లోబల్ రెయిన్బో విద్యాసంస్థల అధినేత మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన సభలో పలువురు విద్యాసంస్థల ప్రతినిధులు మాట్లాడారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య అత్యంత దారుణమైన ఘటన అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నాయకన్ గూడెం,చందన విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగార్జున మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను సభ్య సమాజం ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యా సంస్థల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడి శ్రమ**

కూసుమంచి విజన్ స్కూల్ కరస్పాండెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయుడు తన సొంత బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా తరగతి గదిలోని 40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తాడని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతతో పనిచేస్తారని, అలాంటి ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఉపాధ్యాయులపై, విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బందిపై దాడులకు తావులేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. రూపారెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆగస్టు 21న విద్యాసంస్థల బంద్**

టిఆర్ఎస్ ఎంఏ పిలుపులో భాగంగా ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హత్యకు నిరసనగా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ కొక్కిరేణి సీతారాములు. విద్యా వికాస్ కరస్పాండెంట్ సోనీ శేఖర్ కూసుమంచి జేవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి గ్లోబల్ రెయిన్బో స్కూల్ ఇన్చార్జిస్ జాహ్నవి పాపారావు గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్. పాలేరు వివేకానంద విద్యనికేతన్ కరస్పాండెంట్ జగన్.వివిధ స్కూల్ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యంపై అవగాహనకు పెద్దపీట

**- లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన.**

వేములవాడ ఆగష్టు 20 (ప్రజా కలం ప్రతినిధి) :కంటికమ ఆరోగ్యంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, కంటి సమస్యలను తొలిదశలోనే గుర్తించేం దుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురు వారం నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చక్రవర్తి ఐ కేర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థులు, కళాశాల సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బచ్చు వంశీకృష్ణ, కొమ్ము నటరాజ్,డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో పలువురు విద్యార్థులు, సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించారు.



అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. కంటి చూపు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంటి సమస్యలు ఎదురైనప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. లైన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బచ్చు వంశీ సూచించారు.

**సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం**

సామాజిక సేవలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు అందించడం ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం కలిగిందన్నారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు అందడంతో శిబిరంలో పాల్గొన్న వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మోటూరి శ్రీనివాస్, చీకోటి సంతోష్, శంకరయ్య, రవీందర్, విష్ణు, శరణ్య, అస్మా, భూశ్రా, సుధాకర్, తాటికొండ శ్యామ్, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవసరం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర నాలుగో రోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం, తుక్కుగూడ పట్టణం కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.దేశ ప్రజల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం ప్రతి కుటుంబంపై పడుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్




సంస్థలకు అనుకూలంగా విధానాలు రూపొందించడం ద్వారా దేశ సంపదను కొద్దిమంది చేతుల్లోకి కేంద్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఉపాధి అవకాశాలు పెంచుతామని చెప్పిన కేంద్రం యువతకు స్థిరమైన ఉద్యోగాలు కల్పించడంలో ఎందుకు విఫలమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణకు ఇచ్చిన హామీలు, నిధులు, ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ప్రజా చైతన్య యాత్ర లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఈ బస్సు జాతలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజి రవీంద్రచారి , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.దత్తు నాయక్,బి కె ఎం యూ జిల్లా కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి ప్రభులింగం ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ ఏ ఐ కె ఎస్, జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి గారు, పల్నాటి యాదయ్య, పి దేవేంద్ర గౌడ్, మండల సహాయ బ్రహ్మచారి, రమేష్, ఎన్ యాదగిరి పి. యాదయ్య, రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్ గారు, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా

# ఐక్య ఉద్యమాలు చేయాలి

**- మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య**

పాలేరు ఆగష్టు 20(ప్రజా కలం న్యూస్ )

రెక్కలు ముక్కలు చేసుకుని శ్రమ చేస్తున్న నిరుపేదలను పెట్టుబడుదారులు దోచుకు తింటున్నారని పెట్టుబాడుదారులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు తప్ప వేరే మార్గం లేదని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు.

ఈరోజు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాయల చిరంజీవి సంతాప సభలో బందెల వెంకయ్య పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఎందరో అమరుల త్యాగాలతో లక్షలాది ఎకరాల భూమిని పంచిపెట్టిన తెలంగాణ సాయుధ పోరాట గడ్డపై రాయల సుభాష్ చంద్రబోసు షేక్ చిన్న మలుసూర్. పెద్ద మన్సూర్. రామ నరసయ్య. దొరన్న. మాదాల నారాయణస్వామి. ఎల్లన్న. చంద్రశేఖర్. కాచన పల్లి అమరవీరుల త్యాగాల ఫలితమే ఈరోజు పేద ప్రజల కొంత విముక్తి కలిగిందని ఆయన అన్నారు. ఈ దేశంలో ఎలాంటి శ్రమ లేకుండా కోట్ల అధిపతి అవుతున్న పెట్టుబడుదారుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలేసినప్పుడే శ్రమజీవులకు కష్టజీవులకు విముక్తి కలుగుతుందని అన్నారు. రాయల చిరంజీవి తెలంగాణ ఉద్యమంలో వ్యవసాయ కార్మికుల వేతనాల కోసం ఉపాధి కూలీల హక్కులకై శక్తి వంచన లేకుండా పోరాడిన నాయకుడు మరణం వ్యవసాయ



కూలీలకు పేద ప్రజల కు తీరంలోని అన్నారు.

. రాయిండ్ల చిరంజీవి సంతాప సభకు అరుణోదయ రాష్ట్ర నాయకుడు ఆరేంపుల వెంకన్న అధ్యక్షతన జరిగినది. చిరంజీవికి రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతి తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్. బానోతు శంకర్. రాయండ్ల చిరంజీవి కుమారుడు గురుమూర్తి. మాసు లైన్ మండల నాయకులు కత్తుల మల్లయ్య. కత్తుల నారాయణ. రాయిండ్ల ఆనందరావు. రాయిండ్ల సుధాకర్. వడ్లమూడి వెంకయ్య. వెంకటమ్మ. కేతమ్మ తదితరులు.

# మోడీఘటావో దేశ్ కు బచావో

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**

కందుకూరు, ఆగస్టు 20,(ప్రజా కలం)

కందుకూరు మండలానికి చేరుకున్న ప్రజా చైతన్య యాత్ర కొమ్ము గళ్ళరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సందర్భంగా సీపీఐ నాయకులు ఆందోజు రవీంద్రచారి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నాయని అన్నారు. దేశంలో యువతకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు భద్రత, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ఈ మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రజలను భావోద్వేగ అంశాలతో పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచుతామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటని, నిరుద్యోగ యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా, సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా యువతకు ఉన్న అవకాశాలను తగ్గించడం ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో పేదలు, రైతులు, కార్మికులు, విద్యార్థులకు తగిన ప్రాధాన్యత కల్పించకుండా కార్పొరేట్ వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను అమలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.ప్రజా చైతన్య యాత్ర ద్వారా గ్రామగ్రామాన ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిపై పోరాటాలను బలోపేతం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించేందుకు ప్రజలు ముందుకు రావాలని, ప్రజల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని ఆందోజు




రవీంద్రచారి స్పష్టం చేశారు. ఈ బస్సు జాత రథసారథి పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి దత్తు నాయక్,బి కె ఎం యూ జిల్లా కార్యదర్శి బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యదర్శి ప్రభులింగం, జిల్లా కార్యదర్శి పి. శివకుమార్, జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య మహేశ్వర మండల కార్యదర్శి పి దేవేందర్ గౌడ్, బ్రహ్మచారి ఎన్ యాదగిరి పి యాదయ్య, రమేష్, శ్రీను, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వీలైనంత వరకు వ్యక్తిగతంగా నోటీసు అందజేయాలి

**-మహేశ్వరం నియోజకవర్గం ఎస్ఐఆర్ 2026 శిక్షణ - కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి**

మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)

వీలైనంత వరకు వ్యక్తిగతంగా నోటీసు అందజేయాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం ఎస్ఐఆర్ 2026 శిక్షణ ఆర్డీవో పాల్గొన్నారు. శిక్షణ ముసాయిదా ఓటర్ల జాబితా తర్వాత బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు ఏం చేయాలనే దానిపై స్పష్టత కోసం పెట్టారు. ఈ ఆర్ ఓ ఇచ్చిన ప్రధాన సూచనలు

1. అన్‌మ్యాప్డ్ ఓటర్లు

గత జాబితాతో ప్రస్తుత వివరాలు సరిపోలని ఓటర్లకు నోటీసులు ఇవ్వాలి. నోటీసు ఇచ్చేటప్పుడు సర్ ఉద్దేశ్యం, ఎందుకు నోటీసు వచ్చింది, తర్వాత ఏం చేయాలి, ఏ పత్రాలు కావాలో కూడా వివరించాలి.

2. డిస్క్రెపెన్సీ కేసులు

పేరు, వయస్సు, చిరునామా, సంబంధిత వ్యక్తి వివరాల్లో తేడాలు ఉన్న కేసులను రికార్డులతో సరిచూసి, ఆధారాలతో పారదర్శకంగా పరిష్కరించాలి. వారికి కూడా నోటీసులు అందజేయాలి.

3. నోటీసు సర్వీసింగ్ నిబంధనలు

- వీలైనంత వరకు వ్యక్తిగతంగా నోటీసు అందజేయాలి
 తేదీ, సమయం, వివరాలు రికార్డ్ చేయాలి
- ఓటరు లేకపోతే నిర్ణీత విధానం ప్రకారం మళ్లీ ప్రయత్నించాలి
- స్వీకరణకు ఆధారాలు భద్రపరచాలి



- అందకపోతే కారణం స్పష్టంగా రాయాలి
- బి ఎల్ ఓ ం సూపర్వైజర్ సమన్వయంతో పని చేయాలి

4. పర్యవేక్షణ

ప్రతి బి ఎల్ ఓ తమ పరిధి కేసులను రోజూ చెక్ చేయాలి. సూపర్వైజర్లు బి ఎల్ ఓ ల పనిని రివ్యూ చేసి, సమస్యలు ఉంటే వెంటనే ఈ ఆర్ ఓ కి చెప్పాలి.

లక్ష్యం

అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా, తప్పుడు/అనర్హ నమోదులు తొలగించి, ఓటర్ల జాబితాను 100 శాతం ఖచ్చితమైనదిగా, పారదర్శకంగా తయారు చేయడం.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ , డిప్యూటీ డి ఈ ఓ రూప, డిప్యూటీ తహసీల్దార్ నరేష్ కూడా పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు.. సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 20 (ప్రజా కలం): బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అర్హులైన బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై రూ.12 వేల విలువైన ఆటోమేటిక్ కుట్టు మిషన్లను అందించనున్నారు.ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 1,000 కుట్టు మిషన్లు అందించనున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు ఉన్న బీసీ మహిళలు అర్హులు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుంది. వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు, నిరాశ్రయులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అర్హులు సెప్టెంబర్ 15లోగా tgobmms.cgg.gov.in పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇదే పథకం కింద లబ్ధి పొందిన వారు అనర్హులు. అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.

## మై భారత్ మహేశ్వరం- కందుకూర్ బ్లాక్ వాలంటరీగా తిక్కల మణికుమార్ నియామకం

కందుకూరు, ఆగస్టు 20,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం రాచులూర్ గ్రామానికి చెందిన తిక్కల మణికుమార్ ను మై భారత్ మహేశ్వరం- కందుకూర్ బ్లాక్ వాలంటరీగా నియమితులయ్యారు ఈ మేరకు డిప్యూటీ డైరెక్టర్ మై బారక్ స్నేహాల్ బానూత్కర్ సమక్షంలో నియమింపబడ్డారు.మై భారత్ ద్వారా యువతకు సేవ చేసే ఈ గొప్ప అవకాశాన్ని ఒక బాధ్యతగా భావిస్తూ అందరి సహకారంతో మరింత బాధ్యతగా పనిచేస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతానని అన్నారు.మై భారత్ వాలంటీర్ గా ఎన్నికైనందుకు నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## 108 అంబులెన్సులో సుఖ ప్రసవం

### మగ బిడ్డకు జన్మనిచ్చిన ధనలక్ష్మి

మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం రవీర్యాల గ్రామానికి చెందిన ధనలక్ష్మి, శ్రీశైలం దంపతులకు గురువారం ఉదయం 4.00 గంటలకు పురిటి నొప్పులు వచ్చాయి. వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్సు అక్కడికి చేరుకుంది. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్య లోనే నొప్పులు ఎక్కువ కావడంతో, ఎర్సీపీ డాక్టర్ మనీష్ సూచనల మేరకు అంబులెన్సు సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ దశరత్, పైలట్ బాలకృష్ణలు అక్కడికక్కడే నార్మల్ డెలివరీ చేయించారు. తల్లీ బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఆ తర్వాత కోఠి గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు.మగ బిడ్డకు జన్మనిచ్చిన ధనలక్ష్మి కుటుంబం 108 సిబ్బంది సహాయానికి ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో తల్లి ధనలక్ష్మి,తండ్రి శ్రీశైలం,రవీర్యాల, టెక్నీషియన్ దశరత్, పైలట్ బాలకృష్ణ, డాక్టర్ ఎర్సీపీ డాక్టర్ మనీష్ తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది ప్రమాదం వల్ల ఒకరు ప్రాణాలు కాపాడినట్లు అయిందని అన్నారు.



## ఎబివిపి మహేశ్వరం నూతన నగర కమిటీ ఎన్నిక

### నగర కార్యదర్శి దేవరశెట్టి ప్రణీత్

మహేశ్వరం,ఆగస్టు 20, ( ప్రజా కలం)

ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున గారు మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న ఏబీవీపీ



1949 జూలై 9న ఏర్పడింది. 75 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు దేశభక్తిని పెంచే ఉద్యమాలు చేస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచింది.

నూతన మహేశ్వరం నగర కమిటీ

నగర కార్యదర్శి దేవరశెట్టి ప్రణీత్, జాయింట్ సెక్రెటరీలులి: అభిలాష్, సిద్ధార్థ్, శృతి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్, రాష్ట్ర టెక్నికల్ సెల్ కో కన్వీనర్ చింతల గుణవంత్, రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ ఎన్ రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిల్లీ భాను ప్రసాద్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ ఉద్యమ బలోపేతమే లక్ష్యం

### -ఎంఆర్పీఎస్‌లో కీలక నియామకాలు

**వేములవాడ, ఆగస్టు 20 ( ప్రజా కలం):**

తెలంగాణ ఎమ్మార్పీఎస్‌లో పలు కీలక పదవులకు నూతన నియామకాలు చేపట్టారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు శిరసనల్ల బాలరాజు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కనకం రవి, నాయకులు సుంకపాక దేవరాజు, సందెల దేవయ్యలు నూతన నియామకాలను ప్రకటించారు,తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జోగిని శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొడ్డు లక్ష్మణ్ నియమితులయ్యారు. వేములవాడ టౌన్ అధ్యక్షుడిగా సుంకపాక దేవరాజు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జిగా సందెల దేవయ్యలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి నూతనంగా నియమితులైన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి, అణగారిన వర్గాల హక్కుల సాధనకు అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

### - రాజీవ్ గాంధీ సేవలు దేశానికి చిరస్మరణీయం - డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి





సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20 ( ప్రజా కలం):

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను ఆమె స్మరించుకున్నారు. దేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ, సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు దేశ ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని అన్నారు. దేశంలో టెలికాం, కంప్యూటర్ రంగాల విస్తరణకు రాజీవ్ గాంధీ తీసుకున్న చర్యలు భవిష్యత్ భారత నిర్మాణానికి బాటలు వేశాయని తెలిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఓటు హక్కు కల్పించడం వంటి కీలక నిర్ణయాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాజీవ్ గాంధీ కృషి చేశారని ఆమె గుర్తుచేశారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను, ఆలోచనా విధానాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ లు గడ్డం రాజు, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళల పరిరక్షణకు ఐక్యతే బలం

### - కళాకారుల హక్కులు, సంక్షేమానికి ఐటీఎఫ్ కృషి. -:అరుణోదయ విమలక్క.



వేములవాడ, ఆగస్టు 20 ( ప్రజా కలం ప్రతినిధి) : జానపద కళల పరిరక్షణకు కళాకారుల ఐక్యతే ప్రధాన బలమని అరుణోదయ విమలక్క అన్నారు. ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాల వారీగా సభ్యత్వం పొందిన కళాకారులకు గురువారం సభ్యత్వ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విమలక్క కళాకారులకు కార్డులు అందజేశారు. ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మారం ప్రవీణ్‌కుమార్ (పప్పీ), బుర్ర నట్రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కల్పించడంతోపాటు వారి అభ్యున్నతికి ఐక్యత ఎంతో అవసరమన్నారు పల్లె సంస్కృతి, జానపద కళలు తెలంగాణ మట్టిలో పుట్టిన గొప్ప సంపద అని పేర్కొన్నారు,మట్టి పరిమళించినట్లే పల్లె గొంతుక నుంచి వెలువడే జానపద పాటకు ప్రత్యేక మాధుర్యం ఉంటుందని అన్నారు,జానపద కళలను భావితరాలకు అందించే బాధ్యత కళాకారులపై ఉందని, అందరూ ఐక్యం గా ముందుకు సాగాలని పిలుపుని చ్చారు.

కళాకారుల సంక్షేమమే లక్ష్యం..

ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాల వారీగా కళాకారులను సంస్థలో భాగస్వాములను చేస్తూ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు తెలిపారు. సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీతో కళాకారులకు సంస్థతో అధికారిక అనుబంధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వారి సంక్షేమం, అభ్యున్నతికి మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం కలుగుతుందన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం కోసం ఐటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. అనంతరం కార్డులు పొందిన కళాకారులకు విమలక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ అధ్యక్షుడు కొండ దేవయ్య, స్థానిక నాయకులు ఇప్పపుల అజయ్, మారం కుమార్‌తోపాటు పలువురు కళాకారులు, ఐటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా సిఐటియు జెండా

### - పెన్నార్ పరిశ్రమ కార్మికులు సీఐటీయూలోకి వలసలు..
### -సిఐటియు ద్వారానే అన్ని పరిష్కారం...
### - సిఐటియు ఉంటేనే కార్మికుల సంక్షేమం...
### - కె. రాజయ్య సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు..




**సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20( ప్రజా కలం):**

శ్రామిక్ భవన్లో పెన్నార్ పరిశ్రమ కార్మికులు సీఐటీయూలోకి గురువారం చేరడం జరిగినది. ఈ పరిశ్రమ చెందిన కార్మికులు సిఐటీయూ లోకి దఫా దఫాలుగా చేరడం జరుగుతున్నది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ఆధ్వర్యంలో వివిధ సంఘాలకు చెందిన కార్మికులను సిఐటియు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ కార్మికులకు అండగా సిఐటియు జెండా ఉంటుందని ఆయన అన్నారు. సిఐటియు దారనే కార్మికుల సంక్షేమ సాధ్యమని అన్నారు, సిఐటియు దారినే కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. నిత్యము కార్మికులకు అండగా ఉంటూ పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు. అనేక పరిశ్రమలలో అనేక విజయాలు సాధించిన చరిత్ర సిఐటియుకు ఉందని అన్నారు. మంచి మంచి వేతన ఒప్పందాలు రకరకాల సౌకర్యాలు అన్నీ కూడా సిఐటియు సాధిస్తుందని ఆయన అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఆయన అన్నారు.

చేరిన వారు ..

రాజ్ కుమార్, రామచందర్, సోమలింగం, రాజు, అంకారావు, రాథోడ్, బాబు, ధర్మారావు, నాయక్, రవీందర్ తదితరులు ఉన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సాంబయ్య ,ప్రవీణ్ రెడ్డి, హరిహర తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గురువారం నాడు తుక్కుగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రైమరీ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని సడెన్‌గా తనిఖీ చేశారు.ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడితో వారి పాఠశాలల విద్యా పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమన్వయంతో నాణ్యమైన విద్య అందించాలని కోరారు.ఫ్లన్ కు ప్రాధాన్యం ఫౌండేషనల్ లీటరసీ అండ్ నూమట?రేసీ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసి, పిల్లల్లో అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంచాలని అన్నారు.డిజిటల్, రెమిడీయల్ డిజిటల్ బోధనతో పాటు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడీయల్ తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని బేస్‌లైన్ ఫలితాల ఆధారంగా మిడ్‌లైన్, ఎండ్‌లైన్ టెస్టులకు స్పష్టమైన టార్గెట్లు పెట్టుకోవాలని అన్నారు.జీరో టూ హీరో జీరో పర్ఫార్మర్స్‌ను పర్ఫార్మర్స్‌గా మార్చేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, రోజూ తెలుగు, గణితం, ఇంగ్లీష్‌లో రెమిడీయల్ తరగతులు పెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డా. విస్లావత్ కస్నా నాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శంకరయ్య, యాదయ్య, భాస్కర్ రెడ్డి, లు వి.ఎల్. ఆనంద్ కుమార్, సి.పి. నాయుడు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ కమిటీ నియామకం అధ్యక్షులుగా అనేగౌని యాదగిరి గౌడ్

కందుకూరు,ఆగస్టు 20, (ప్రజా కలం)

స్వశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే వినాయక చవితి మరియు దసరా ఉత్సవాల నిర్వహణ కోసం ఈరోజు కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సెప్టెంబర్ 14న జరగనున్న వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అనేగౌని యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులు ఎగిరిశెట్టి సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి ఇటమోని భరత్ యాదవ్,కోశాధికారి ఎగిరిశెట్టి అనంత్ ,కమిటీ సభ్యులు స్వశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కమిటీ సభ్యుల సహకారంతో ఉత్సవాలను క్రియాశీలకంగా, మంగళకరంగా నిర్వహిస్తామని కమిటీ తెలిపింది.



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలి

### - బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం
### - కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కన్నా దోచుకోవడం దాచుకోవడమే
### - పేదలకు కేసీఆర్ కొండంత అండ - మాజీ సర్పంచ్ వీర నాయక్

మహేశ్వరం, ఆగస్టు 20, ప్రజాకలం :

కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ వీర నాయక్ డిమాండ్ చేశారు. గురు వారం నాడు మహేశ్వరంలో ఆయన మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. “కేసీఆర్ గారు పేద ప్రజలకు పెద్దన్నలా అండగా నిలిచారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి సమస్యలను పరిష్కరించారు. కంటికి రెప్పలా ప్రజలను కాపాడారు” అని అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం పూర్తిగా విస్మరించబడుతోందని ఆయన ఆరోపించారు. పేదల పెళ్లి కోసం ఇచ్చే లక్ష రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయడం దారుణమని అన్నారు.

అదేవిధంగా రైతు బంధు, రైతు బీమా, వృద్ధాప్య పింఛన్ ను 4000 రూపాయలకు పెంచుతామన్న హామీ, మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం వంటి వాగ్దానాలు ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. “ఒక రూపాయి కూడా ఇవ్వకుండా అనేక సంక్షేమ పథకాలకు మంగళం పాడారు. ప్రజలను నరకయాతనకు గురిచేస్తున్నారు” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.నేడు గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచూ స్తున్నారని వీర నాయక్ అన్నారు.

“ప్రజా సంక్షేమం జరగాలన్నా, అభివృద్ధి సాధ్యం కావాలన్నా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ రావాల్సిందే. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇవ్వడం కంటే దోచుకోవడం, దాచుకోవడమే ఎక్కువైంది'' అని ఆయన అన్నారు.పేదలకు కేసీఆర్ కొండంత అండ అని, వెంటనే నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.




## రేగోడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో సమయపాలన పాటించని టీచర్లు

### పట్టించుకోని జిల్లా అధికారులు

మెదక్ ఆగస్టు 20(ప్రజాకలం ప్రతినిధి) రేగోడు మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సమయపాలన పాటించడం లేదు. ఈ విషయంపై రిపోర్టర్లు ప్రశ్నించగా సంగారెడ్డి నుంచి బస్సులు



లేవని పొంతనలేని సమాధానలు చెబుతున్నారు. 13 మంది ఉపాధ్యాయురాలు ఉండగా గురువారం నాడు ప్రార్థన సమయంలో ముగ్గురు ఉపాధ్యాయులే ఉండడం విడ్డూరం. ఎంఈఓ డిఓ కూడా చూసి చూడనట్టు వ్యవహరించడం కొట్టొచ్చినట్టు కనపడుతుంది. ఏకంగా పదిమంది టీచర్లు రాకపోవడం ఏంటి అని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యాశాఖ మంత్రి స్పందించి పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సమయపాలన పాటించి విద్యార్థులకు విద్య బోధన నేర్పే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## ట్రాస్మా ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలల బంద్ కు సహకరించండి

కూకట్ పల్లి, ఆగస్టు 20, ప్రజా కలం ప్రతినిధి:

నల్గొండ జిల్లాలో ని నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ సోదరి రూపారెడ్డి హత్యను ట్రస్మా కండించింది. ఇందుకు నిరసనగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి లు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాలలను మూసివేసి మద్దతు తెలపాలని కోరారు. ఇలాంటి అమానవీయ సంఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆశించాలన్నారు. సభ్య సమాజం సిగ్గు పడే ఇలాంటి సంఘటనలు జరుగకుండా అందరూ సమిష్టి బాధ్యత స్వీకరించవలసిందేనాన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు మాదక ద్రవ్యాలకు లోను కాకుండా, ఇతర విషయాల్లో ప్రవర్తనా బాధ్యతను పాఠశాలపై నెట్టి వేయకుండా తామే బాధ్యత వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అవగాహన కల్పించగల్గుతాం కానీ, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## బాలికను వేధించిన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష



మెదక్ ఆగస్టు 20 (ప్రజాకలం ప్రతినిధి ) బాలికను వేధించిన నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష. బాలికను వేధిస్తూ అసభ్యకరమైన ఫొటోలు నాకు పంపాలని కోరడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

పోలీసుల వివరాల ప్రకారం. దాసరి స్వామి (26) అనే వ్యక్తి తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను ఫోన్ నెంబర్ ఇవ్వాలని తరచూ వేధించేవాడు. బాలిక స్నేహితుల వద్ద నుంచి ఆమె ఫోన్ నెంబర్ తీసుకుని ఫోన్ చేసి, పాఠశాల వద్దకు వస్తానని, తనను కలవాలని ఒత్తిడి చేసేవాడు. బాలిక అతడిని కలవకుండా ఇంటికి వెళ్లడంతో నిందితుడు బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో ఇకపై బాలిక జోలికి రానని నిందితుడు రాతపూర్వకంగా హామీ ఇచ్చాడు. అయితే రెండేళ్ల తర్వాత వేసవి సెలవుల్లో మళ్లీ బాలికకు వాట్సాప్‌లో సందేశాలు పంపించాడు.

అనంతరం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాలికను అసభ్యకరమైన చిత్రాలు పంపాలని కోరుతూ వేధించాడు. 2024 మే 24న బాలిక తండ్రికి ఫోన్ చేసి తన కుమార్తెను ఇంటికి పంపాలని, లేకపోతే ఆమె మేజర్ అయిన తర్వాత లేపుకుపోతానంటూ బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మెదక్ జిల్లా శివంపేట మండలంలో అప్పటి ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కేసుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో సమర్పించారు. పోలీసుల సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడికి మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. కేసు దర్యాప్తు, కోర్టు వ్యవహారాల్లో కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్‌ఐ విఠల్, కృష్ణగౌడ్, సీడీఓ ఆనంద్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

## మహేశ్వరం కేసీ తండా కొత్వాల్ చెరువులో 16 ఏళ్ల విద్యార్థి దుర్మరణం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు

మహేశ్వరం, ఆగస్టు 20: (ప్రజా కలం)

మహేశ్వరం మండలం కేసీ తండాలోని కొత్వాల్ చెరువులో విషాద ఘటన చోటుచేసుకుంది. స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన 16 ఏళ్ల విద్యార్థి సుప్రతిక్ నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంచిర్యాల జిల్లాకు చెందిన సుప్రతిక్ మహేశ్వరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డీఎస్‌సీటీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.



గురువారం ఐదుగురు స్నేహితులతో కలిసి కేసీ తండాలోని కొత్వాల్ చెరువుకు ఈతకు వెళ్లాడు. వారిలో ఇద్దరికే ఈత వస్తుంది. వారు నీటిలో ఈత కొడుతుండగా, మిగిలిన ముగ్గురు గట్టుపై నుంచి చూస్తున్నారు. ఈ క్రమంలో స్నేహితులు ఈత కొడుతుండటంతో తాను కూడా ప్రయత్నిద్దామని సుప్రతిక్ నీటిలోకి దిగాడు. అయితే లోతైన ప్రాంతానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. స్నేహితులు వెంటనే గమనించి కాపాడేందుకు ప్రయత్నించినా అప్పటికే ఆలస్యమైంది.సుప్రతిక్ తండ్రి పేరు రవి. కుటుంబంలో ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. కుమారుడి అకాల మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

### - రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన
### - టిపిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 20,(ప్రజా కలం)

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టిపిసిసి కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్‌లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ




82 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,టిపిసిసి కార్యదర్శి, యేల్మెటి అమరేందర్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి సుదర్శన్ రెడ్డి ,రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,బంగారి అశోక్, శ్రీరాములు, సుభాన్ యాదవ్ ,నవారు మల్లారెడ్డి, పుట్టగల జగన్, అమృత నాయుడు, వంగేటి మధుసూదన్ రెడ్డి, కృష్ణంరాజు గౌడ్ ,పగడాల ఉమేష్,చంద్రపాల్ రెడ్డి ,రవికాంత్ రెడ్డి , వెంకటేష్ గౌడ్,దిలీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాతం కుమార్ ,గిరిధర్ ,శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, భాస్కర్ ,గిరి, మనీ ,తిరుమలేష్, మర్రి చంద్రశేఖర్, కార్యకర్తలు నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## నందిగామ కుంటపై రగడ!

### - నందిగామ కుంట తొలగింపుపై సర్పంచ్ విక్రమ్ గౌడ్ ఫైర్..



పటాన్‌చెరు,
ఆగస్టు 20 (ప్రజా కలం) ప్రతినిధి

నందిగామ గ్రామ పరిధిలోని కుంట పరిరక్షణపై వివాదం ముదురుతోంది. గ్రామ ప్రజలకు, పంచాయతీకి సమాచారం ఇవ్వకుండానే కుంటకు సంబంధించిన సర్వే నిర్వహించడంపై సర్పంచ్ విక్రమ్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కుంటను అక్రమంగా తొలగించే చర్యలకు నీటిపారుదల శాఖ అధికారులు సహకరిస్తున్నారంటూ ఆరోపించారు. పటాన్‌చెరు మండల స్థాయి ప్రత్యేక సమీక్ష సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ విక్రమ్ గౌడ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. గ్రామస్తులకు తెలియకుండా, పంచాయతీకి సమాచారం ఇవ్వకుండా కుంటపై సర్వే ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రామానికి చెందిన కుంటలను పరిరక్షించాల్సిన అధికారులు, వాటి తొలగింపునకు సహకరించడం సరికాదని మండిపడ్డారు. కుంటను అక్రమంగా తొలగించే ప్రయత్నాలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విక్రమ్ గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా సర్వే నిర్వహించడానికి కారణమేంటి? కుంట పరిరక్షణకు అధికారులు తీసుకుంటున్న చర్యలేంటి? అన్న ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. నందిగామ కుంట వ్యవహారంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది..

## అభివృద్ధి పనులపై అధికారుల ఆరా

### -పటాన్‌చెరు మండల అభివృద్ధిపై అధికారుల సమగ్ర సమీక్ష..

పటాన్‌చెరు,ఆగస్టు 20 (ప్రజా కలం) ప్రతినిధి

మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ నేపథ్యంలో గురువారం పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండల పరిధిలోని వివిధ శాఖల పనితీరు,అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు సంబంధించిన సమస్యలపై సమావేశంలో విస్తృతంగా సమీక్షించారు సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పంచాయతీ అధికారి, ఉప తహసీల్దార్, మండల విద్యాశాఖ అధికారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను సమీక్షించి,పెండింగ్ సమస్యల పరిష్కారం,అభివృద్ధి పనుల వేగవంతంపై చర్చించారు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు.మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు.



## మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ములుగులో పెట్రోల్ బంక్

గజ్వేల్ నియోజకవర్గం:20 ఆగస్టు
( ప్రజా కలం ప్రతినిధి)

మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ‘ఇందిరా మహిళా శక్తి’ పథకం కింద ములుగు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.గురువారం సాయంత్రం గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రంలోని రాజీవ్ రహదారి వెంబడి రైతు వేదిక సమీపంలో ఉన్న 8 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ స్థలాన్ని పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం మహిళా సమాఖ్యలకు కేటాయించనున్నట్లు తెలిపారు.స్వయం సహాయక సంఘాలు



(ఎస్ హెచ్ జి), టౌన్/జిల్లా మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్వహణ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆయిల్ కంపెనీలు, ప్రభుత్వ సహకారంతో మహిళలకు అవసరమైన శిక్షణ అందించి,ఉపాధి మరియు వ్యాపార రంగాల్లో రాణించేలా పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

# గీతంలో సాంకేతిక శిక్షణ హోరు

## -అధునాతన సాంకేతికతపై గీతం అధ్యాపకులకు శిక్షణ

పటాన్‌చేరు, ఆగస్టు 20 (ప్రజా కలం) ప్రతినిధి

వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా బోధన, పరిశోధన నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ అధ్యాపకులకు యంత్ర అభ్యాసం,లోతైన అభ్యాసంపై మూడు రోజుల ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు మ్యాట్‌ల్యాబ్



ఆధారంగా నిర్వహించిన కార్యశాలను ఆర్కాన్స్ ఇన్, మ్యాథ్‌వర్క్స్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని విద్యుత్, ఎలక్ట్రానిక్స్, సమాచార ప్రసార ఇంజనీరింగ్ విభాగం నిర్వహించింది. యంత్ర అభ్యాసం, లోతైన అభ్యాసంలోని కీలక అంశాలతో పాటు వాటిని ఇంజనీరింగ్, పరిశోధన రంగాల్లో ఆచరణాత్మకంగా వినియోగించే విధానంపై శిక్షణ ఇచ్చారు. మ్యాథ్‌వర్క్స్ సీనియర్ శిక్షణ ఇంజనీర్ డాక్టర్ శుభోబ్రత భట్టాచార్య ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకులు పాల్గొని మ్యాట్‌ల్యాబ్ సాధనాలపై ప్రత్యక్ష అనుభవం పొందారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో కార్యక్రమం జరిగింది. డాక్టర్ మాధవి తాతినేని, డాక్టర్ ఎం. మరియదాసు సమన్వయం చేశారు..

# పెన్నార్ కార్మికుల సీఐటీయూ బాట..

## -దఫాలవారీగా సీఐటీయూలో చేరుతున్న పెన్నార్ కార్మికులు..

పటాన్‌చేరు, ఆగస్టు 20 (ప్రజా కలం) ప్రతినిధి

పెన్నార్ పరిశ్రమకు చెందిన కార్మికులు దఫాల వారీగా సీఐటీయూలో చేరుతున్నారు. శ్రామిక్ భవన్‌లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కే. రాజయ్య ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన పలువురు కార్మికులు సీఐటీయూ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ కార్మికులకు




అండగా సీఐటీయూ జెండా ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలోనే కార్మికుల సంక్షేమం సాధ్యమవుతుందని, వేతన ఒప్పందాలు, వివిధ సౌకర్యాలు సాధించేందుకు నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సీఐటీయూ అని పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని అన్నారు. సీఐటీయూలో చేరిన వారిలో రాజ్‌కుమార్, రామచందర్, సోమలింగం, రాజు, అంకారావు, రాథోడ్, బాబు, ధర్మారావు, నాయక్, రవీందర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సాంబయ్య, ప్రవీణ్‌రెడ్డి, హరిహర తదితరులు పాల్గొన్నారు..

# మౌలాలి చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మల్కాజిగిరి ఆగస్టు 20(ప్రజా కలం ప్రతినిధి)

మౌలాలి చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, 186వ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, వెంకటేష్, అమీర్ భాయ్, ఫారుక్, భాస్కర్, చంద్రకాంత్, ముక్తార్, షకీల్, నరసింహ, ప్రేమ్, యాకూబ్, నర్సింగ్ రావు, భీమ్ రాజ్, కృష్ణ, సుభాయ్, దైవసాయం, మహిళా నాయకురాలు మహిమదా,డివిజన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకుడు నాని, అభిలాష్, దినేష్, హరీష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# అక్లూరులో కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఆగస్టు 20:

వేల్పూర్ మండల పరిధిలోని అక్లూరు గ్రామంలో గురువారం కల్యాణ లక్ష్మి పథకం చెక్కును పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు పల్లపు లక్ష్మికి ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిన్నా జనార్ధన్, గ్రీన్ ప్లానెట్ ఆఫీసర్ (+ూా) స్వాతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, మరియు కారోబార్ స్వామి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## యువకుడు మృతి, ఇంకో వ్యక్తికి తీవ్ర గాయాలు



మెదక్ ఆగస్టు 20(ప్రజాకలం ప్రతినిధి) జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మృతి, ఇంకో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండల అంతారం గేటు వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఆకుల దుర్గ ప్రసాద్(21)తన స్నేహితుడు రామయంపేట్ మండలం కాట్రియాల గ్రామానికి చెందిన మహేష్ (20) లు నర్సాపూర్ నుంచి మెదక్ వైపు బైక్ పై అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ అంతారం గేటు సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న బర్రె ను ఢీకొనడంతో ఈ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో దుర్గా ప్రసాద్ బైక్ పై నుంచి ఎగిరి బర్రె కొమ్ములపై పడడంతో అతని తల క్రింది భాగం మెడలో కుచ్చుకోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగి, ఘటన స్థలంలోనే మృతి చెందగా మహేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన మహేష్ ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన దుర్గా ప్రసాద్ ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై అమరేందర్ రెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కందుకూరు చౌరస్తాలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు,ఆగస్టు 20,(ప్రజా కలం)

కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న,మాజీ ప్రధాని,ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మహనీయుడికి కాంగ్రెస్ పార్టీ పక్షాన మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్ బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ సాంకేతిక,విద్య,టెలికమ్యూనికేషన్, గ్రామీణాభివృద్ధి 33శాతం మహిళా రిజర్వేషన్లు,18 ఏళ్లకే ఓటు హక్కు,ఆర్థిక రంగాల్లో ప్రపంచం ముంగిట మన దేశం అగ్రగామిగా ఉందంటే ఆనాడు రాజీవ్ గాంధీ గారు చేపట్టిన సంస్కరణల ఫలితమే. రాజీవ్ గాంధీ గారి జయంతిని పురస్కరించుకుని,దేశంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని,మత సామరస్యాన్ని, ఐక్యతను



పెంపొందించాలనే సందేశంతో జరుపుకునే సద్భావనా దినోత్సవం ప్రజలందరికీ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలవాలని, రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడ వెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ అండెకర్ సురేందర్ మాజీ సర్పంచ్ అనేగోని పాండు గౌడ్, అధ్యక్షులు గాదె కుమార్ సీనియర్ నాయకులు గుండ్ర సుధాకర్ రెడ్డి,జంగచారి,గాడేలా అనిల్ వరికుప్పల బాబు ఎగిరిశెట్టి శంకర్,శంకర్ గాడేలా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి అంకితం కావాలి

## గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి

గజ్వేల్:20 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి అంకితం కావాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,పీసీసీ నాయకులు నాయిని యాదగిరి అన్నారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో వారు మాట్లాడారు. గ్రామీణాభివృద్ధికి నిధులు,18 ఏళ్లకే ఓటు హక్కు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి పలు సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

కంప్యూటరీకరణ, టెలికమ్యూనికేషన్,ఐటీ,రక్షణ,విమానయాన రంగాలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణల ఫలితంగా నేడు భారత యువత ప్రపంచస్థాయిలో సత్తా చాటుతోందన్నారు.

దేశం కోసం ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీలు చేసిన త్యాగాలను ఎవరూ మరువలేరని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతోందని వారు విమర్శించారు. కుల,మత,ప్రాంతాల పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు వ్యతిరేకంగా



యువత చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణతో పాటు పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుకేందర్‌రెడ్డి,నంగనూరి సత్యనారాయణ,గుప్తా విష్ణువర్ధన్‌రెడ్డి, నక్క రేగొండగౌడ్, అమరేందర్, రాములుగౌడ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్,ఉడెం శ్రీనివాస్‌రెడ్డి, షరీఫ్, నరేష్, అజార్, జకీర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..

# నారాయణ గురు ఆశయాలు ఆదర్శనీయం: దళిత సంక్షేమ సంఘం.

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 20:

సమాజంలో కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు మహనీయుడు నారాయణ గురు చేసిన పోరాటం, త్యాగం చిరస్మరణీయమని దళిత సంక్షేమ సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షుడు మాల్లురి రాజారాం అన్నారు. నారాయణ గురు 170వ జయంతి సందర్భంగా గురువారం మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల్లురి రాజారాం మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో జన్మించిన నారాయణ గురు కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు. మనుషులంతా ఒక్కటే, అందరూ సమానమే అనే సమానత్వ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పేందుకు నారాయణ గురు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం సభ్యులు యమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి కాన్షీరాం



మాలాజీ, జర్నలిస్ట్ మామిడి రాజు, కర్నాల రమేష్ (ధర్మోరా) తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలకు ఘన నివాళి

## -సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ పునాది..

పటాన్‌చేరు, ఆగస్టు 20 (ప్రజా కలం) ప్రతినిధి

భారతదేశంలో సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పునాది వేశారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ తెలిపారు. దేశ అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన సంస్కరణలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ శిబిర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్



పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. టెలికమ్యూనికేషన్లు, కంప్యూటర్, శాస్త్ర సాంకేతిక రంగాలకు రాజీవ్ గాంధీ ప్రాధాన్యం కల్పించారని తెలిపారు. ఆయన సంస్కరణలతోనే భారత్ సాంకేతిక రంగంలో ముందుకు సాగిందన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగన్నగారి గోపాల్, దస్తగిరి, మన్నె రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్, నాయకులు అశోక్, శ్రీనివాస్, వీరేష్, అనిల్, రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

# కేసీఆర్ కోసం 274 కి.మీ పాదయాత్ర

## 11 రోజుల పాటు కాలినడకన ఎర్రవల్లికి చేరుకున్న ఇద్దరు సామాన్య అభిమానులు

గజ్వేల్ నియోజకవర్గం: 20 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా కావాలనే ఆకాంక్షతో ఇద్దరు సామాన్య అభిమానులు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన జాడే తిరుపతి, దుర్గం శంకర్ 11 రోజుల పాటు సుమారు 274 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి గజ్వేల్ నియోజకవర్గం



ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే ఎలాంటి స్వార్థం,వ్యక్తిగత వినతులు లేకుండా ఈ పాదయాత్ర చేపట్టామని వారు తెలిపారు. అనంతరం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తనపై చూపిన అభిమానాన్ని, 11 రోజుల పాటు సుదీర్ఘంగా పాదయాత్ర చేసిన వారి సంకల్పాన్ని అభినందించారు. "మళ్లీ మన ప్రభుత్వం వస్తున్నది. అప్పుడు తప్పకుండా నన్ను వచ్చి కలవండి" అంటూ వారిని అభినందించారు. అనంతరం జాడే తిరుపతి, దుర్గం శంకర్ తమ స్వగ్రామానికి వెళ్లేందుకు కేసీఆర్ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయించారు.

# స్టేషన్ బెయిల్ కోసం లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై ఆంజనేయులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 ప్రజాకలం : ఓ కేసు విషయంలో ఒకరికి స్టేషన్ బెయిల్ ఇస్తానంటూ లంచం డిమాండ్ చేసిన ఎస్సై ఏసీబీకి చిక్కిన సంఘటన కామారెడ్డి జిల్లాలో గురువారం చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా జిల్లా పోలీసు శాఖలో అలజడి ఏర్పడింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ అధికారి అడ్డదారి తొక్కాడు. లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రాజంపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి,.. ఓ కేసు విషయంలో స్టేషన్? బెయిల్? నిమిత్తం స్థానిక ఎస్సై ఆంజనేయులును ఆశ్రయించాడు. అయితే సదరు ఎస్సై స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు రూ.లక్ష డిమాండ్ చేశాడు. చివరికి రూ.50వేలకు ఒప్పందం కుదుర్చుకు న్నాడు. దీంతో బాధితుడు గతంలో రూ.20వేలు ముట్టజెప్పాడు. మిగతా రూ.30వేలు ఇచ్చే క్రమంలో ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డిలోని ఎస్సై నివాసంలో బాధితుడి నుంచి ఎస్సై రూ.30 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ప్రస్తుతం అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇలాంటి ఘటనలు పోలీసు వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి.



## ఫ్రెషర్స్ పార్టీలో ఆడి పాడిన విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని పీఎం శ్రీ మాడల్ స్కూల్లో విద్యార్థులకు గురువారం ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించి నట్లు ప్రిన్సిపల్ తోట గాంధీ




తెలిపారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఈ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించార న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ లోకి ప్రవేశించిన వారికి ఆహ్వానం పలికారన్నారు. విద్యార్థులు ఇంటర్ లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఆనందంగా ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్తమాష్ జహంగీర్, రాజశేఖర్, ప్రియదర్శిని ,లక్ష్మణ్ సింగ్ ,బలవంత రావు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు

### - మాజీ ఎమ్మెల్యే గంపను సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలిపారు. ఈ మేరకు గురువారం తనను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులకు ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సాయన్న కీర్తి గురించి తెలుసుకుందాం....

పండుగ సాయన్న భారత స్వాతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. ఆయన 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో మరణించారు. దాన ధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా, అల్లూరి సీతారామరాజుగా సుపరిచితుడు. ప్రజలను దోచుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్ ముదిరాజ్, ఇప్ప శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మినారాయణ ముదిరాజ్, కాళ్ళ రాజమణి - గణేష్ ముదిరాజ్, పిట్ల వేణుగోపాల్ ముదిరాజ్, సునూగురి భాను ప్రకాష్ ముదిరాజ్, దాకె అరవింద్ ముదిరాజ్, నాగరాజ్ ముదిరాజ్, దుబ్బాక ప్రసాద్ ముదిరాజ్, చింతల రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, మాణిక్య శ్రీకాంత్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ సమావేశం

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 20:**

మోర్తాడ్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ (దీవీజ) సమావేశం కమిటీ చైర్మన్, సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, పంచాయతీ ప్రతినిధులు పాల్గొని గ్రామ పరిధిలోని సహజ వనరుల పరిరక్షణ, జీవ వైవిధ్య నమోదు ప్రక్రియపై సుదీర్ఘంగా




చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల నరేష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రకృతి వనరులను, వృక్ష, జంతు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణ సమతుల్యతను అందించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, కార్యాచరణ:**

పీపుల్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్ (PBR): గ్రామంలో లభించే ఔషధ మొక్కలు, చెట్లు, వివిధ పంట రకాలు, పెంపుడు-అటవీ జంతువులు, పక్షుల వివరాలను అధికారికంగా నమోదు చేయనున్నారు.

**జలవనరుల రక్షణ:** గ్రామ పరిధిలోని చెరువులు, కుంటలను కలుషితం కాకుండా కాపాడటంతో పాటు భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

హరిత సంరక్షణ: రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని, విచక్షణారహితంగా చెట్లను నరకడాన్ని కఠినంగా అరికట్టాలని తీర్మానించారు.

సాంప్రదాయ విజ్ఞానం: తరతరాలుగా వస్తున్న దేశవాళీ విత్తనాలు, నాటు వైద్య పద్ధతుల వివరాలను సేకరించి భద్రపరచనున్నారు.

ప్రజా చైతన్యం: ప్లాస్టిక్ నియంత్రణ, తడి-పొడి చెత్త వేరు చేయడం వంటి పర్యావరణ పరిరక్షణ అంశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు.

ఈ కార్యక్రమంలో జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నరేందర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### అధికారం చేతిలో ఉందని

## నిబంధనలు గాలికొదిలేశారా?

### - తాటిచెర్లపాలెంలో అదనపు అంతస్తు నిర్మాణంపై తీవ్ర ఆరోపణలు - టౌన్‌ప్లానింగ్ అధికారుల మౌనంపై ప్రశ్నలు

**విశాఖపట్నం ఆగస్టు 20 (ప్రజాకలం) :**

జీవీఎంసీ జోన్--5 పరిధిలోని 43వ వార్డు తాటిచెర్లపాలెంలో భవన నిర్మాణ నిబంధనలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆమోదిత భవన ప్రణాళికకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రైవేట్ పాఠశాల ఎదురుగా ఉన్న సందులో నిర్మాణం జరుగుతున్న ఈ భవనానికి వాస్తవంగా ఎన్ని అంతస్తులకు అనుమతి ఉంది? ప్రస్తుతం నిర్మిస్తున్న అదనపు అంతస్తుకు జీవీఎంసీ అనుమతి తీసుకున్నారా? అనుమతి ఉంటే దానికి సంబంధించిన పత్రాలను అధికారులు ఎందుకు బహిరంగంగా వెల్లడించడం లేదు? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

అధికారుల పరిధిలోనే నిర్మాణం.. చర్యలు ఎక్కడ?

నిర్మాణంపై సంబంధిత అధికారుల దృష్టికి ఫిర్యాదులు తీసుకెళ్లినప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్లాన్, వాస్తవ నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నది ప్రశ్నగా మారింది.

ముఖ్యంగా సచివాలయం ప్లానింగ్ విభాగానికి చెందిన ఫాతిమా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ వ్యవహారశైలిపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయితే వారిపై వస్తున్న ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నది సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

"ప్లాన్ ఒకటి.. నిర్మాణం మరొకటా?"

ఆమోదిత ప్లాన్‌లో అనుమతించిన అంతస్తుల కంటే అదనంగా నిర్మాణం చేపడుతున్నట్లయితే అది నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుందా లేదా అన్నది జీవీఎంసీ అధికారులు స్పష్టం చేయాలి.

అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మిస్తున్నట్లు తేలితే నిర్మాణం ప్రారంభ దశలోనే ఎందుకు నిలిపివేయలేదన్నది మరో కీలక ప్రశ్న. నిబంధనలు సామాన్యులకు ఒకలా, రాజకీయ పరిచయాలు లేదా పలుకుబడి ఉన్న వారికి మరోలా ఉంటే అది ప్రజల్లో అధికార వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందని స్థానికులు అంటున్నారు.

రాజకీయ పలుకుబడి ఉందని ఇష్టారాజ్యమా?

స్థానికుల ఆరోపణల ప్రకారం నిర్మాణదారుడికి రాజకీయ అనుబంధం ఉందని, జనసేన కార్యకర్తగా పరిచయం ఉన్న వ్యక్తి కావడంతో అధికారులపై ప్రభావం చూపుతున్నారనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు అధికారిక ధృవీకరణ అవసరం ఉంది.

రాజకీయ పరిచయం ఉన్నా, లేకపోయినా చట్టం అందరికీ సమానమే. అధికారంలో ఉన్నవారికి లేదా రాజకీయ అనుబంధం ఉన్నవారికి నిబంధనలు వర్తించవన్న భావన ఏర్పడితే అది ప్రమాదకర పరిణామమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

టౌన్‌ప్లానింగ్ ఏసీపీ తిరుపతిరావు దృష్టి సారించాలి

ఈ వ్యవహారంపై టౌన్‌ప్లానింగ్ ఏసీపీ తిరుపతిరావు స్వయంగా దృష్టి సారించి, సంబంధిత సిబ్బంది ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా స్వతంత్రంగా సైట్ తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధానంగా:

భవనానికి మంజూరైన అసలు ప్లాన్ ఏమిటి?

ఎన్ని అంతస్తులకు అనుమతి ఉంది?

అదనపు అంతస్తుకు ప్రత్యేక అనుమతి ఉందా?

ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణం మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగా ఉందా?

సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ తదితర నిబంధనలు పాటిస్తున్నారా?

నిర్మాణాన్ని పర్యవేక్షించాల్సిన అధికారి ఎవరు?

ఫిర్యాదులు అందిన తర్వాత ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకున్నారు?

అనే అంశాలపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమమని తేలితే చర్యలు ఎక్కడ?

నిర్మాణానికి అదనపు అంతస్తుకు అనుమతి లేదని అధికారుల తనిఖీలో తేలితే నిబంధనల ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలి. అనుమతి ఉన్నట్లయితే ఆ అనుమతిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి.

"అనుమతి ఉంటే పత్రాలు చూపించాలి.. అనుమతి లేకపోతే నిర్మాణాన్ని అడ్డుకోవాలి" అన్నదే స్థానికుల డిమాండ్.

నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు వేచి చూసి, ఆ తర్వాత నోటీసులు ఇచ్చి వ్యవహారాన్ని ముగించే పద్ధతికి స్వస్తి పలకాలని



వారు కోరుతున్నారు.

కమిషనర్ జోక్యం తప్పనిసరి

ఈ వ్యవహారంలో జీవీఎంసీ కమిషనర్ నేరుగా జోక్యం చేసుకుని ఉన్నతస్థాయి అధికారులతో తనిఖీ చేయించాలని స్థానికులు కోరుతున్నారు. ఆమోదిత ప్లాన్, నిర్మాణం, అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు.

చట్టం అందరికీ సమానమా? లేక పలుకుబడి ఉన్నవారికి ప్రత్యేక నిబంధనలా?

తాటిచెర్లపాలెం అదనపు అంతస్తు వ్యవహారంలో జీవీఎంసీ అధికారులు ఇచ్చే సమాధానమే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గిరి నగర్ డివిజన్ ఐడీపీఎల్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బుయ్యని శివకుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన



భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నేతలు కేక్ కట్ చేసి, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, సీనియర్ నాయకులు జేమ్స్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్, పాలకృష్ణ, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బొట్ల విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు కనకరావు, జలీల్ ఖాన్, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు గణేష్, జాకీర్, మేకల ఎల్లయ్య, పాషా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

వలిగొండ ఆగస్టు 20 ప్రజాకలం: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.గురువారం మండల పరిధిలోని వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆసుపత్రి హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా,అవసరమైన మందులు తగినంతగా ఉన్నాయా,ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలు,నమోద వుతున్న కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అవసరమైన మందులు ముందుగానే సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. వైద్యులు అందరూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.

అనంతరం గ్రామంలో ఫారం పాండ్ల కోసం స్థలాల గుర్తింపు,వాటి నిర్మాణ పురోగతి,వర్షపు నీటి నిల్వ కోసం సోక్ పిట్స్,మ్యాజిక్ సోక్ పిట్స్ నిర్మాణంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో అందుబాటులోకి వచ్చే వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం అర్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ,మొక్కల పెంపకం,వర్షపు నీటి నిల్వ కోసం అనువైన ప్రదేశాల గుర్తింపు,వాటి నిర్మాణానికి సంబంధించిన పురోగతిపై సమీక్షించారు.అనంతరం అర్రూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.తదుపరి అర్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి



ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు,అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండే సమయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆన్‌లైన్ చెయూత పింఛన్ దరఖాస్తుల నమోదుపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి,మండల పంచాయతీ అధికారి వై.ప్రేమలత,ఏపీఓ పరశురాములు,సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## విద్యార్థులతో కలిసి సద్భావన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గిరి నగర్ డివిజన్‌కు చెందిన కట్టే శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సద్భావన ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు రెండు వేల పైచిలుకు మంది విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన సద్భావన ర్యాలీలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్, కంప్యూటర్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, వారు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బహుమతులను అందజేసి అభినందించారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీకాంత్ యాదవ్ ను శ్రీశైలంగౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జై రామ్, రాములు, సత్యనారాయణ, మహేష్ గౌడ్, శివప్రసాద్ యాదవ్, రవికుమార్ గుప్తా, ఉప్పల్ రావు, నరేందర్ గుప్తా, తిరుపతిరెడ్డి, శ్రీనివాసచారి, ప్రైవేట్ పాఠశాలల యజమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివారు ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో, ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం

### : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ నందు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....

గతంలో గ్రామపంచాయతీ స్థాయిగా ఉన్న కొంపల్లిని ప్రణాళికాబద్ధంగా, ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసుకుంటూ నేడు కార్పొరేషన్ స్థాయికి అభివృద్ధి పరిచామన్నారు. కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి 12 ఏళ్ల కాలంలో నగరంతో పాటు నగర శివారు ప్రాంతాలను ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ నందు ప్రధాన రోడ్డుతో పాటు అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి అపర్ణ పామ్ మెడోస్, పామ్ గ్రోస్ తో కొంపల్లి డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈ విరాట్, టీపీవో వీణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ, ప్రవీణ్, వినోద్, చింతల దేవేందర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంగీతరెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, వినోద్, ప్రవీణ్, షన్ను భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## డిచ్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి: పీడీఎస్‌యూ డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 20:

డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తక్షణమే సొంత భవనం నిర్మించాలని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు ఎం. మున్నా మాట్లాడుతూ.. సొంత భవనం లేకపోవడంతో కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తరగతులు నిర్వహిస్తున్న గదుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, చుట్టూ ఉన్న గోడలు కూలిపోయే స్థితికి చేరాయని పేర్కొన్నారు. పైకప్పు రేకులు పాడై రంధ్రాలు పడటంతో విద్యార్థులు నిత్యం భయాందోళనల మధ్యే పాఠాలు వినాల్సి వస్తోందని మండిపడ్డారు. ఉన్నత విద్యను అందించే కళాశాలలో కనీస అవసరాలైన స్వచ్ఛమైన తాగునీరు, తగినన్ని మూత్రశాలలు, లైబ్రరీ, సైన్స్ ప్రయోగశాలలు (ల్యాబ్‌లు) లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆధునిక వసతులతో కూడిన నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల నాయకులు అరవింద్, హేమాంజలి, రఘు తదితరులు పాల్గొన్నారు.



# నేడే వరలక్ష్మీ వ్రతం

## - వ్రతం చేసి వాయనాలు ఇచ్చి పుచ్చుకోనున్న మహిళలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 ప్రజాకలం : వరాలిచ్చే తల్లి వరలక్ష్మీ దేవి వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రత ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడం వల్ల లక్ష్మీదేవి కృపా కటాక్షలు కలిగి అష్టైశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. అంతేకాదు సకల శుభాలు కలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి అని హిందూ పురాణాలు చెబుతున్నాయి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపదలెన్నో ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అర్థం కూడా ఉంది. (శ్రావణ మాసం విశిష్టత).

శ్రావణమాసంలో రెండో శుక్రవారం లేదా పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్నిఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈ వ్రతాన్ని చేయకోవచ్చు. వరలక్ష్మీ వ్రతానికి ఆది దేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకొనే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు,వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

వరలక్ష్మీ వ్రతం పూజా సామాగ్రి

పసుపు, కుంకుమ,
గంధం, విడిపూలు, పూల మాలలు, తమలపాకులు, 30 వక్కలు, ఖర్జూరాలు,
అగరవత్తులు, కర్పూరం,
చిల్లర పైసలు, తెల్లని వస్త్రం, రవిక దుస్తులు, మామిడి ఆకులు,
ఐదు రకాల పండ్లు, అమ్మవారి ఫోటో,
కలశం, కొబ్బరి కాయలు,
తెల్ల దారం లేదా నోము దారం, లేదా పసుపు రాసిన కంకణం,
ఇంటిలో తయారుచేసిన నైవేధ్యాలు, బియ్యం, పంచామృతాలు. దీపపు కుందులు, ఒత్తులు, నెయ్యి.

వ్రతం చేసే విధానం....

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి, ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజా మందిరంలో ఒక మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి, కలశం ఏర్పాటు చేసుకోవాలి. అమ్మవారి ఫోటో లేదా రూపును తయారుచేసి అమర్చు కోవాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి. అనంతరం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజ ప్రారంభించాలి.





## జాగృతి జాతీయ న్యాయ సేవల పథకం

### అవయవ దానం చట్టాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించాలి

### -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి లత

బొమ్మలరామారం, ఆగస్టు 20 (ప్రజా కలం)

ఒక్క అవయవ దానం,కొత్త ఆశ,కొత్త జీవితం ప్రాణాలు కాపాడటమే అసలైన ధర్మం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి లత అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవి లత బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ తిరుమణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి గ్రామస్తులకు వ్యవసాయ సంబంధిత చట్టాలు,మాదక ద్రవ్య నిషేధం,బాల్య వివాహల నిర్మూళన చట్టం,శిక్షలు, పిల్లలపై జరిగే లైంగిక నేరాల చట్టం,శిక్షలు,బాధితులకు అందిస్తున్న పరిహారం చట్టం, జాగృతి జాతీయ న్యాయ సేవల పథకం,అవయవ దానం చట్టాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించి న్యాయ సహాయం,సలహాకు న్యాయ సేవ సంస్థలను ఆశ్రయించవచ్చని తెలిపి అవయవ దానంపై పోస్టర్ ఆవిష్కరణ చేశారు. న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు బాల కార్మిక నిషేధం, చట్టం,శిక్షలపై మరియు న్యాయ సేవ సంస్థ చట్టం వలన కలిగే ప్రజలకు కలిగే లాభాలను,న్యాయ సహాయం పొందటానికి అర్హతలు వివరించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. బొమ్మలరామారం ఎస్.ఐ బుగ్గ శ్రీశైలం మాట్లాడుతూ వివిధ క్రిమినల్ చట్టాలు,ఎఫ్ఐఆర్, కంప్లైంట్స్ వాటిపై వివరించి మాదక ద్రవ్య నిషేధం పూర్తి స్థాయిలో గ్రామస్తుల సహకారంతో అమలు జరుపుతున్నామని తెలిపారు. మండల పంచాయతీ అధికారి శశికళ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయిలో అభివృద్ధికి మండల పరిషత్ శాఖ ద్వారా సంపూర్ణ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాలని, రాజ్యంగ అంశాలు అర్థం చేసుకొని గౌరవం ఉంచి,చట్టం ఒక కట్టుబాటని,చట్ట ప్రకారం నడుచుకోవటం ద్వారా సామాజిక అభివృద్ధి జరిగి ప్రతీ గ్రామం సాధికారత సాధించుకుంటే నిజమైన నాగరికత వర్ధిల్లుతుందని, చట్టాలపై పరిజ్ఞానం అందిస్తున్నందుకు న్యాయ సేవ సంస్థలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ,తమ గ్రామస్తులకు అవగాహన సదస్సులు పెట్టడంలో ఇంకా కృషి చేస్తామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ శాఖ ద్వారా ప్రభుత్వ సేవలు ప్రభావవంతంగా గ్రామస్తుల, సర్పంచుల,వార్డు సభ్యుల సహకారంతో అధికారుల మార్గదర్శకత్వంతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చీకటిమామిడిలోని అంగన్వాడీ పాఠశాలను, బొమ్మలరామారం మరియు మాల్యాల లోని జి సి యం చైల్డ్ కేర్,ఆధారణ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లను సందర్శించి, నిర్వాహకులకు పటిష్టంగా నడపడానికి తగిన సూచనలు చేశారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటం

ఆత్మకూరు: పట్టణంలోని స్థానిక డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్ ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు విద్యారంగా సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఎన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మారిన విద్యారంగా సమస్యలు తీరడం లేదని వారు అన్నారు. రోజురోజుకు విద్యావ్యవస్థలో ఫీజులు వసూలు అధికంగా చేస్తున్నారని వారు అన్నారు. విద్యార్థి హక్కుల పై ప్రశ్నించకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని వారు అన్నారు. ఒకవైపు విద్యార్థులు యువత ప్రశ్నించి దేశానికి రాష్ట్రానికి మంచి వనరులు తీసుకువచ్చే ప్రయత్నంలో విద్యార్థులు యువత ఉండాలని చెప్పుతూ మరోవైపు విద్యార్థుల హక్కులను కాల రాస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని వారు అన్నారు. విద్యార్థులు యువత ఏమాత్రం ప్రశ్నించకుండా స్వార్ధ రాజకీయాలకు అనుగుణంగా విద్యార్థులు యువత ఉండాలని ఉద్దేశంతోనే కొత్త కొత్త జీవోలు తీసుకొని వచ్చి విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్నాయని వారు తెలిపారు విద్యార్థుల సమస్యలు కనీసం చెప్పుకోడానికి అవకాశం ఇవ్వనట్టి రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటని వారు తెలిపారు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ లు మెక్చార్జీలు లేక పేద బడుగు బలహీన విద్యార్థులు అందరూ కూడా దూరమై పరిస్థితి ఉందని వారు తెలిపారు ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థులంతా ఏకం చేసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఆత్మకూరు పట్టణంలోని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మహిళ డిగ్రీ కళాశాల ప్రభుత్వ ఐటిఐ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసి వారి జీవితాలకు బాట చూపాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు పెరిగినటువంటి ధరలకు అనుగుణంగా హాస్టల్ ప్రతి విద్యార్థికి 3000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఆత్మకూరు మండలం నూతన కమిటీని 17 మందితో ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు

## ఎమ్మిగనూరులో తాగునీటి ప్రాజెక్టు పైప్‌లైన్ పనులు ప్రారంభం

ఎమ్మిగనూరు : నియోజకవర్గ ప్రజలకు 24 గంటల తాగునీటి సరఫరా లక్ష్యంగా చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయి. ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు పైప్‌లైన్ పనులకు సంబంధించిన ప్రాథమిక పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మైనారిటీ కాలనీలోని 200 పైపులను అన్‌లోడింగ్ చేశారు. త్వరలోనే పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు 24 గంటల నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా వేసవిలో తాగునీటి ఇబ్బందులను తగ్గించి, ప్రజలకు సురక్షితమైన మరియు నిరంతర నీటి సరఫరా అందించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా నిలవనుంది. పైప్‌లైన్ పనుల సమయంలో రోడ్లపై, ప్రజలకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉన్నందున, ప్రజలు మరియు వ్యాపారులు పనులకు సహకరించి, పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని తాగునీటి సమస్య లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## విఖ్యాత్ వెంచర్ ప్రభుత్వ భూములను కబ్జా చేశారని జిల్లా కలెక్టర్ కు వచ్చిన ఫిర్యాదులపై విచారణ

### - ప్రభుత్వ భూములు,అసైన్డ్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### - బొమ్మలరామారం మండల ఇన్చార్జ్ తాహసిల్దార్ సునీల్ కుమార్

బొమ్మలరామారం,
ఆగస్టు 20 (ప్రజా కలం)

యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, మేడిపల్లి గ్రామంలో ఉన్న విఖ్యాత్ వెంచర్ ప్రభుత్వ భూములను కబ్జా చేశారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు వచ్చిన ఫిర్యాదు పై గురువారం రోజున మేడిపల్లి గ్రామంలో ఉన్న విఖ్యాత్ వెంచర్ కు సంబంధించిన పట్టా భూములను ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన అసైన్డ్ భూములను బొమ్మలరామారం మండల ఇన్చార్జ్ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశానుసారం మేడిపల్లి గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 124 అసైన్డ్ భూమి మోకాపై మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి,మండల సర్వేయర్ శ్రీనివాస్,జిపిఓ అధికారి గ్రామస్తుల ఆధ్వర్యంలో భూమిని పరిశీలించారు



124 సర్వే నెంబర్ లో 38 ఎకరాల 13 గుంటల అసైన్డు భూమి ఉన్నదని అధికారులు తెలిపారు అందులో ప్రభుత్వం అసైనీలకు 24.10 గుంటల భూమిని మంజూరు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం మంజూరు చేసిన 28 మంది పట్టాదారులు మోకా లో ఉన్నారా అని విచారణ జరుపుతున్నామని తెలిపారు ఇట్టి భూమి సర్వేనెంబర్ కు సంబంధించిన హద్దురాలను నిర్ణయించడం జరుగుతుందని మండలాధికారులు తెలిపారు పూర్తి సర్వే చేసిన అనంతరం ప్రభుత్వ అసైన్డ్ భూమి కబ్జాకు గురైందా లేదా అనే విషయం తెలుస్తుందని అన్నారు విచారణలో ప్రభుత్వ భూమి కబ్జా జరిగినది అని తేలితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు అసైన్ పట్టాలను రద్దు చేసి ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు